# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 09-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 357 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఢిల్లీ ఫలితాలపై ఒమర్ అబ్దుల్లా

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీ చేసి ఓటమిని చవి చూశాయి. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా విమర్శలు గుప్పించారు. మీకు నచ్చినట్లుగా మరింతగా కొట్టుకోండి, ఒకరిని ఒకరు అంతం చేసుకోండి" అంటూ చురక అంటించారు.

### బీజేపీకి పెరిగిన ఓట్ల శాతమెంత..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గత ఎన్నికలతో పోలిస్తే 7 శాతం అధికంగా ఓట్లు సాధించింది. ఫలితంగా ఆ పార్టీ గత ఎన్నికల కంటే 40 సీట్లు అధికంగా గెలుచుకుంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ ఓటు బ్యాంకు 10 శాతం క్షీణించడంతో ఆ పార్టీ 40 సీట్లు నష్టపోయింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను బీజేపీ

## ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా
# అంగీకరిస్తాం

**– ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని వ్యాఖ్య**
**– కార్యకర్తలకు, పార్టీకి ఓటేసిన వారికి కృతజ్ఞతలు తెలిపిన రాహుల్ గాంధీ**



హైదరాబాద్,ఫిబ్రవరి08,(నిజం చెపుతాం) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఢిల్లీ ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నామని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలకు, తమ పార్టీకి ఓటు వేసిన ఓటర్లకు రాహుల్ గాంధీ ధన్యవాదాలు తెలిపారు. కాలుష్యం, ద్రవ్యోల్బణం, అవినీతి పైనా... ఢిల్లీ అభివృద్ధి కోసం, ఢిల్లీ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏమాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేకపోయింది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు గాను భారతీయ జనతా పార్టీ 48 స్థానాల్లో, ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాల్లో విజయం సాధించాయి. కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది. అయితే, తమ ఓటు బ్యాంకు గతంలో కంటే పెరిగిందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. 2030లో తాము అధికారంలోకి వస్తామని జైరాం రమేశ్ వంటి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## హైదరాబాద్‌లోని కొత్త ఫ్లైఓవర్లపై లోతుగా
# అధ్యయనం చేయాలి



**– పలు ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష**
**– మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేయాలన్న ముఖ్యమంత్రి**
**– రహదారుల విస్తరణపై పలు సూచనలు**
**– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి08,(నిజం చెపుతాం) హైదరాబాద్‌లో ప్రతిపాదిత ఫ్లైఓవర్ల నిర్మాణంపై సమగ్ర అధ్యయనం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు అభివృద్ధి ప్రాజెక్టులపై పురపాలక శాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారు చేయాలని, 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ చెరువుపై అధికారులు మూడు ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి సమర్పించారు. సుమారు 2.5 కిలోమీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి పలు మార్పులు, చేర్పులు సూచించారు.



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో
# బీజేపీ జయభేరి...

2

**ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారు..**

**– ఆప్ ను చిత్తు చేసి ఢిల్లీ పీఠం చేజిక్కించుకున్న కాషాయ దళం**
**– విజయోత్సవ సభకు హాజరైన ప్రధాని మోదీ**
**– ఢిల్లీ ప్రజలు అభివృద్ధి వైపు నిలిచారని వెల్లడి**
**– అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి08,(నిజం చెపుతాం) గతంలో ఎన్నడూ లేనంతగా హెూరాహెూరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ మళ్లీ పాగా వేసింది. ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అనుకూలమైన
# వాతావరణం ఉంది

**- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందన్న కేటీఆర్**
**- వికారాబాద్‌లో ఎవరికి టిక్కెట్ ఇచ్చినా కలిసి పని చేయాలని సూచన**
**- కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అని విమర్శ**

హైదరాబాద్,ఫిబ్రవరి08,(నిజం చెపుతాం) రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) అనుకూలమైన వాతావరణం ఉందని, ముఖ్యమంత్రిగా కె. చంద్రశేఖర రావు తిరిగి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వికారాబాద్ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే పది, పదిహేను రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వికారాబాద్‌లో ఆరు జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయని, గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్లు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.ఎవరికి టిక్కెట్ ఇచ్చినా పార్టీలోని వారంతా ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని, అలా చేయని పక్షంలో నష్టపోయేది మనమేనని ఆయన అన్నారు. లేకుంటే మనమే నష్టపోతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల



హృదయాల్లో నిలిచిపోయిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి సాధించింది శూన్యమని ఆయన విమర్శించారు.

## ఢిల్లీ ప్రజల గెలుపు కాదని...
# ఇది దేశ ప్రజల గెలుపు

**- ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు**
**- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన**
**- ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి**
**- ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు**
**- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి,ఫిబ్రవరి08,(నిజం చెపుతాం) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని అన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు.కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు
# గాడిద గుడ్డు మిగిలింది

**- ఈ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ పాత్ర అమోఘం**



**- కనీసం బోణీ కొట్టని కాంగ్రెస్ - రెండో స్థానంలో ఆప్**

హైదరాబాద్,ఫిబ్రవరి08,(నిజం చెపుతాం) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు స్పందించారు. కాంగ్రెస్ కనీసం ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి లేకపోవడం పట్ల ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గాడిద గుడ్డు మిగిలిందంటూ ఎద్దేవా చేశారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ... ఈ ఘోర పరాజయాల్లో రాహుల్, రేవంత్ రెడ్డిల పాత్ర అమోఘం అంటూ ట్వీట్ చేశారు. "ఇక్కడ (తెలంగాణ) హామీలు అమలు చేయకుండా... ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన మీకు ఓట్లు పడతాయా? మీ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైంది.

## ఢిల్లీ సెక్రటేరియట్
# సీజ్..

**- ఢిల్లీ ఫలితాలలో ఓటమి దిశగా ఆప్**
**- ఎల్జీ ఆదేశాలతో సెక్రటేరియట్ ను సీజ్ చేసిన జీఏడీ**
**- సచివాలయం నుంచి ఫైల్స్ తరలిపోకుండా ఉండేందుకు ఎల్జీ ఆదేశం**

2



## నాపై ఓ రాజకీయనేత అవాకులు చెవాకులు పేలాడు

**- చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమానికి హాజరైన చిరంజీవి**
**- ఓ మహిళ గురించి ఆసక్తికర అంశం వెల్లడి**
**- ఆమె తన అభిమాని కూడా కాదని వివరణ**



2

## మీసేవ' కేంద్రాల్లో రేషన్ కార్డుల దరఖాస్తులపై పౌరసరఫరాల శాఖ స్పష్టత

**- మీసేవ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదన్న పౌరసరఫరాల శాఖ**
**- ప్రజాపాలన సందర్భంగా వచ్చిన దరఖాస్తులనే ఆన్‌లైన్ చేయిస్తున్నామన్న పౌరసరఫరాల శాఖ**
**- మార్పులకు, చేర్పులకు సంబంధించి మీ సేవ ద్వారా దరఖాస్తులు అందుతున్నాయని వెల్లడి**



2

# ఢిల్లీ సెక్రటేరియట్ సీజ్..

**మొదటిపేజీ తరువాయి..**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆప్ ఓటమి ఖరారయింది. దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా కీలక ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ సెక్రటేరియట్ ను సీజ్ చేయాలని ఆదేశించారు. ఆప్ ఓడిపోతున్న క్రమంలో... సెక్రటేరియట్ లోని కీలక ఫైళ్లు తరలిపోకుండా ఉండేందుకు ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాలతో సెక్రటేరియట్ ను జీఏడీ సీజ్ చేసింది. గత పదేళ్లుగా ఆప్ పై బీజేపీ అవినీతి ఆరోపణలు చేస్తోంది. ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వస్తే కాగ్ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెడతామని గతంలో ప్రధాని మోదీ చెప్పారు. ఇప్పుడు యాక్షన్ తీసుకునేందుకు బీజేపీ రెడీ అవుతోంది. న్యూఢిల్లీ స్థానం నుంచి కేజ్రీవాల్, జంగ్ పురా నుంచి మనీశ్ సిసోడియా ఓటమిపాలయ్యారు. మొత్తం 70 స్థానాలకు గాను 48 స్థానాల్లో బీజేపీ ముందంజలో ఉండగా, ఆప్ 22 స్థానాల్లో లీడ్ లో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఒక్క చోట కూడా ప్రభావాన్ని చూపించలేకపోయింది.

# మీసేవ' కేంద్రాల్లో రేషన్ కార్డుల దరఖాస్తులపై పౌరసరఫరాల శాఖ స్పష్టత

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి మీసేవ ద్వారా దరఖాస్తుల స్వీకరణపై పౌరసరఫరాల శాఖ స్పష్టతనిచ్చింది. కొత్త రేషన్ కార్డుల జారీ కోసం మీసేవ ద్వారా దరఖాస్తులను స్వీకరించడం లేదని ఆ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు మీసేవ ద్వారా దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని తెలిపింది.ప్రజాపాలన సందర్భంగా వచ్చిన దరఖాస్తులను మాత్రమే ఆన్‌లైన్ చేయిస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ పేర్కొంది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని మాత్రమే మీసేవను కోరినట్లు స్పష్టం చేసింది. అయితే, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులు మీసేవ ద్వారా స్వీకరించబడుతున్నాయని తెలిపింది.కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నారనే వార్తలు రావడంతో, ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి మీసేవ కేంద్రాల వద్ద బారులు తీరారు. అయితే, మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించకపోవడంతో గందరగోళం నెలకొంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నికల కమిషన్ ఈ ప్రక్రియను నిలిపివేసిందని కొందరు ప్రచారం చేశారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ, మీసేవ కేంద్రాల్లో రేషన్ కార్డుల దరఖాస్తులను ఎన్నికల కమిషన్ నిలిపివేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయమై తమను పౌరసరఫరాల శాఖ కానీ, మీసేవ కానీ తమను సంప్రదించలేదని ఆయన తెలిపారు.

# ప్రతీ రైతుకి నీరు అందాలి

**%-% ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (నిజం న్యూస్)వజీరాబాద్ మేజర్ ద్వారా విడుదల చేసిన నీరు వారబంధీల కారణంగా నిలిపివేయడంతో కాలువ చివరిలోని గ్రామాలకు నీరు అందక, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తక్షణమే స్పందించారు. ఇరిగేషన్ అధికారులతో కలిసి వజీరాబాద్ మేజర్ కాలువను పూర్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మైనర్ కాలువల అధిక సంఖ్యలో ఉండటంతో నీటి ప్రవాహం చివరి దశ వరకు సరిగ్గా కొనసాగడం లేదని పేర్కొన్నారు. దీంతో వారబంధీలను తొలగించాలని, పైస్థాయి అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.అలాగే, కాలువల్లో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలని, నీటి ప్రవాహం అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల కష్టాలు తీరేలా, ప్రతి ఎకరానికి తగిన నీరు అందేలా చర్యలు తీసుకోవడానికి త్వరలోనే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చిన్నారులే అధికారులు.. ఉపాధ్యాయులు!




**-అలరించిన స్వపరిపాలన దినోత్సవం చెన్నైపాలెం పాఠశాలలో**

మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (నిజం న్యూస్)త్రిపురారం మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉన్నత అధికారులుగా, ఉపాధ్యాయులుగా భాద్యతలు స్వీకరించి పరిపాలన సాగించిన తీరు అందరినీ ఆకట్టుకుంది.కలెక్టర్‌గా రామవత్ గౌతం, డీఈఓగా బొలిగొర్ల శ్రీరామ్, ఎంఆర్‌ఓగా అక్షయ, ఎంపీడీఓగా సాత్విక, ఎంఈఓగా బాలాజీ వ్యవహరించగా, ప్రధానోపాధ్యాయులుగా వంకడోత్ దుర్గాప్రసాద్ బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ పనితీరుతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలోని సమస్యలను ప్రస్తావించి, వాటి పరిష్కార మార్గాలను సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరగడానికి తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు జరిపారు.కార్యక్రమంలో గజటెడ్ ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు నరసింహ స్వామి, లక్ష్మి, దశరథ్ నాయక్, శ్రీనివాస్, నరేందర్, ఝాన్సి, విజయలక్ష్మి, లలిత, నీలిమా, తిరుపతమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.ఈ స్వపరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జయభేరి..

**మొదటిపేజీ తరువాయి..**

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఢిల్లీ ప్రజలు ఇకపై ఆధునిక నగరాన్ని చూడబోతున్నారని అన్నారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చని పేర్కొన్నారు. పనితీరు ఆధారంగానే అనేక రాష్ట్రాల్లో మళ్లీ బీజేపీకే అధికారం ఇస్తున్నారని తెలిపారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికామని, మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని మోదీ చెప్పారు. బీహార్ లో నితీశ్ కుమార్ కూడా ఎన్డీయేపై విశ్వాసం ఉంచారని, ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారని వివరించారు. బీజేపీ పథకాలు పేదలు, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉంటాయని స్పష్టం చేశారు. మోదీ గ్యారెంటీ అంటే తప్పకుండా పూర్తయ్యే గ్యారెంటీ అని ఉద్ఘాటించారు. "ఢిల్లీని వాతావరణ కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమే అధికారంలో ఉంది. ఎన్డీయే పాలిత రాష్ట్రాలతో పోల్చితే ఢిల్లీలో పాలన ఎంత అధ్వానంగా ఉందో అందరూ చూశారు. అవినీతిపై పోరాడతామన్న వారే అవినీతిలో కూరుకుపోయారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అవినీతి కేసులో జైలుకు వెళ్లారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఎన్నో సంవత్సరాల పాటు పోరాడారు. ఇవాళ ఆ అవినీతి పార్టీ ఓటమిపై అన్నా హజారే కూడా సంతోషిస్తున్నారు. అభివృద్ధి వైపే ఉంటామని ఢిల్లీ ప్రజలు ఓటుతో ఘనమైన తీర్పు ఇచ్చారు. యమునా నది మనందరికీ పూజ్యనీయమైన నది. కానీ, ఆ నది పరిశుభ్రతను నిర్లక్ష్యం చేశారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న యమునా నదిని మేం ప్రక్షాళన చేస్తాం. యమునా నది పవిత్రతను కాపాడతాం. ఇది మోదీ గ్యారెంటీ" అంటూ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపైనా స్పందించారు. ఢిల్లీలో వరుసగా 6 ఎన్నికల్లో కాంగ్రెస్ ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. సున్నా సీట్లతో రెండు పర్యాయాలు హ్యాట్రిక్ కొట్టిన కాంగ్రెస్ కు గోల్డ్ మెడల్ ఇవ్వొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. కాంగ్రెస్ నేతలను అర్బన్ నక్సల్స్ తో పోల్చారు. కాంగ్రెస్ నేతలు అర్బన్ నక్సల్స్ భాష మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల్లో వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టడమే కాంగ్రెస్ పని అని మండిపడ్డారు.

# నాపై ఓ రాజకీయనేత అవాకులు చెవాకులు పేలాడు: చిరంజీవి

**మొదటిపేజీ తరువాయి..**

చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఓ ఆసక్తికరమైన అంశం వెల్లడించారు. గతంలో తాను దేశ ప్రధానితో కలిసి అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నానని, అది చూసి ఓ రాజకీయ నాయకుడు తనపై అవాకులు చెవాకులు పేలాడని తెలిపారు. అప్పటికి తాను రాజకీయాలు వద్దనుకుని దూరంగా వచ్చేసినవాడ్ని అని చిరంజీవి వివరించారు. "నా మీద గౌరవంతోనో, లేకపోతే నన్ను ఎంకరేజ్ చేయాలనో, పశ్చిమ గోదావరి జిల్లా వాడ్ని కాబట్టి, లేకపోతే సెలబ్రిటీని కావడం వల్లనో నన్ను ఆ కార్యక్రమానికి పిలిచారు. దాంతో నేను ఆ సభకు వెళ్లాను. కానీ ఆ నాయకుడు నా గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడాడు. అతడు అలా ఎందుకు మాట్లాడడో అర్థం కాలేదు. అతడు అన్న మాటల్లో నిజం లేనప్పుడు ఆ మాటలు నాకు తాకవు, నేను ఫీలవను. ఆ రాజకీయ నేత తన స్వభావాన్ని బయటపెట్టుకున్నాడు. నా స్వభావం ఏంటంటే... అలాంటి వాటికి స్పందించను. కానీ, నన్ను ప్రేమించే వాళ్లు అలాంటి ఘటనలకు స్పందిస్తుంటారు. వాళ్ల స్పందన ఎలా ఉంటుందో తెలియాలంటే ఓ ఉదాహరణ చెబుతాను. నన్ను తిట్టిన వ్యక్తి ముంపు గ్రామాల పరిశీలన కోసం తూర్పు గోదావరి జిల్లా పర్యటనకు వెళితే... ఓ బిడ్డ తల్లి అతడిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టింది. ఆమె మాస్ కాదు... చూస్తే చాలా క్లాస్ లేడీలా అనిపించింది. ఓ మోతుబరి రైతు కుటుంబానికి చెందిన ఆమెలా, రిచ్ ఫ్యామిలీకి చెందిన దానిలా కనిపించింది. తిరిగి వస్తావు కదా... నీ అంతు చూస్తానంటూ ఆ నేతకు వార్నింగ్ కూడా ఇచ్చింది. ఎవరో ఆ క్లిప్పింగ్ ను నాకు పంపించారు. ఎవరైనా ఫ్యాన్స్ ఇలా తిట్టి ఉంటే... అబ్బా, అనవసరంగా ఇలా చేస్తున్నారే అని బాధపడేవాడ్ని... సర్లే, వాళ్ల ఆవేశం అలా ఉంది అని సర్దిచెప్పుకునేవాడ్ని. కానీ ఆ గృహిణిని చూస్తుంటే చాలా ఆశ్చర్యం కలిగింది. దాంతో నాకు ఆసక్తి కలిగింది... ఆమె ఎవరో కనుక్కోండి అని చెప్పాను. ఆమెతో మాట్లాడి, ఓ ఇంటర్వ్యూలా చేసి ఓ వీడియోను నాకు పంపారు.

# కేంద్ర ప్రజావ్యతిరేక బడ్జెట్ కు ఎంసిపిఐయు - ఆర్ఎంపిఐ నిరసన

మిర్యాలగూడ ఫిబ్రవరి 8 (నిజం న్యూస్) మిర్యాలగూడ: కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 8, 2025న ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక, దోపిడి వర్గాలకు అనుకూలమైన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఎం సి పి ఐ యు – ఆర్ ఎం పి ఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ జాతీయ కమిటీల పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం సి పి ఐ యు కేంద్ర కమిటీ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం మాత్రమే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, విభజించు పాలించు విధానాన్ని కొనసాగిస్తోందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తున్నదని ఆరోపించారు. పేద, మధ్య తరగతి వర్గాలకు వ్యతిరేకంగా విద్య, వైద్యం, కనీస అవసరాలకు నిధులు కేటాయించని తీరును ఎం సి పి ఐ యు – ఆర్ ఎం పి ఐ పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే బడ్జెట్‌ను సవరించి, తెలంగాణ నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి, జిల్లా నాయకులు భరత్, మల్లేష్, సందీప్, జ్యోతి, వినయ్, కమలమ్మ, సాలమ్మ, నాగరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# బీసీలకు రూ. 2 లక్షల కోట్ల ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలి

**- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్**

మిర్యాలగూడ ఫిబ్రవరి 8(నిజం న్యూస్)నల్లగొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ, బీసీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలకులకు బీసీలను అభివృద్ధి చేయాలనే నిజమైన చిత్తశుద్ధి ఉంటే, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను తక్షణమే ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని అన్నారు. అలాగే, బీసీలకు ప్రైవేట్ రంగంలో ప్రత్యేక కోటా కల్పించాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కుల గణనలోని ఆయా కులాల వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో 2 ఎకరాల విస్తీర్ణంలో బీసీ భవనాలు నిర్మించాలని, బీసీ గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, అన్ని సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాల ఏర్పాటుతో పాటు బాలికల హాస్టళ్లలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చిలకరాజు శ్రీను, దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి డి. లింగా నాయక్ పాల్గొన్నారు.



# సాయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ప్రారంభోత్సవం

**- శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8(నిజం న్యూస్)హనుమాన్ పేట 22వ వార్డులో చెన్నై షాపింగ్ మాల్ ఎదురుగా ఏర్పాటు చేసిన సాయి మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఫితా కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, పగిడిమర్రి గోవర్ధన చారి ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రథమ చికిత్స అందించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. గత 40 ఏళ్లుగా ఆయన అనేక మందికి వైద్యం అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు అవసరమైన సమయంలో రోగులను పంపిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి నరసింహారెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, కుప్పల శ్రీనివాసరావు, బలుగూరి శ్రీనివాసు, ఆరిఫ్, ఉబ్బపల్లి కాశయ్య, అమృతా రెడ్డి, హనుమాన్ పేట కాలనీ ముఖ్యులు ఆకుల రామారావు, హనుమయ్య, శ్యాము, సుబ్బారావు, సాయి తొండపు హరిబాబు, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొరపల్లి మల్సూర్, రాష్ట్ర ఈసీ సభ్యుడు వై. శ్రీనివాస్ బాబు, మిర్యాలగూడ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటా చారి, మిర్యాలగూడ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు గడగోజు చంద్రశేఖర్, నల్గొండ జిల్లా స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి పెందుర్తి గోవర్ధన చారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి చేర్యాల వెంకటాచారి, మిర్యాలగూడ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.హనుమాన్ పేట 22వ వార్డు కాంగ్రెస్ ఇన్చార్జి పగిడిమర్రి గోవర్ధన చారి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ఈ మెడికల్ స్టోర్ ద్వారా అవసరమైన ఔషధాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడు కొండూరు మల్లికార్జున చారి, కార్యదర్శి నర్సింగజు రామాచారి, కోశాధికారి బంధన కంటి హనుమా చారి, సహాయ కార్యదర్శి పామోజు రామాచారి, గౌరవ ఉపాధ్యక్షుడు సురోజు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బంధన కంటి నాగాచారి తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రారంభోత్సవం ప్రజల ఆదరణతో విజయవంతంగా జరిగింది.



# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ శంకుస్థాపన

**- బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 8(నిజం న్యూస్) మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వాచ్యతండా గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతారెడ్డి శ్రీనివాసరెడ్డి, నల్లమోతు సాంబశివరావు, ఆంగోతు హాతిరాం నాయక్, లావూరి మేగ్య నాయక్, కుందూరు వీర కోటిరెడ్డి, లావూరి శ్రీను నాయక్, పెద్ద కోటిరెడ్డి, సోమ సైదిరెడ్డి, మాలావత్ రవీందర్ నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, బుల్లెట్ ఆనంద్, సూర్యా నాయక్, రఫీ, ఫయాజ్ నాగుల్ మీరా తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం సమాజ అభివృద్ధికి మార్గసూచిగా నిలుస్తుందని, భక్తుల ఆధ్యాత్మిక శ్రద్ధను పెంచేందుకు ఇది దోహదపడుతుందని బీఆర్ఎస్ నేతలు అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల సేవలో అందుబాటులోకి తీసుకురావాలని వారు తెలిపారు.

# ఎఫ్‌సెట్, పీజీఈసెట్ 'కీ' అభ్యంతరాలకు రూ.500 ఫీజు రుసుమా?? ఇదెక్కడి న్యాయం??

## -ఫీజు రుసుము రూ.500 నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించాలి %-% బీసీ నేత లింగం గౌడ్ డిమాండ్

మిర్యాలగూడ ఫిబ్రవరి 8(నిజం న్యూస్) ఎఫ్‌సెట్, పీజీఈసెట్ తదితర ప్రవేశ పరీక్షల ప్రాథమిక 'కీ'లపై అభ్యంతరాలు తెలిపేందుకు రూ.500 చెల్లించాలని ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల అభ్యంతరాలు నమోదు చేసేందుకు ఫీజు విధించడం అన్యాయమని విమర్శించారుఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా తక్షణమే? కలుగజేసుకొని ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మెజారిటీ విద్యార్థులు బడుగు, బలహీన వర్గాలకు చెందినవారేనని, వారికి ఆర్థిక భారం తప్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జనసైన్యం అధ్యక్షుడు సింగం నాగేశ్, ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఊడ్చి రైతుల వినూత్న నిరసన



రాజపేట,ఫిబ్రవరి 8(నిజంచెపుతాం) రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులు నీటితో నింపాలని డిమాండ్ చేస్తూ మండలానికి చెందిన రైతులు జేఏసీగా ఏర్పడి గత 3 వారాలుగా రోజుకో పద్ధతితో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు.తమ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని,స్థానిక ఎమ్మెల్యేను కోరారు.శనివారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద రైతులు చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చి తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి,పంటలు ఎండిపోతున్నాయని గొలుసు కొట్టు చెరువులకు నీటిని విడుదల చేసి ఇక్కడి రైతులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఉట్కూరి అశోక్ గౌడ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, బెడిదే వీరేశం,బెడిదే కృష్ణ,చిగుళ్ల బీరయ్య,మెందు భగవాన్ రెడ్డి,శేఖర్ రెడ్డి, చలమలపల్లి లక్ష్మణ్,పుల్లయ్య,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దండు మల్కాపురం హైస్కూలు ఫిజికల్ డైరెక్టర్ భావనకు డాక్టరేట్

చౌటుప్పల్,ఫిబ్రవరి 8(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామం లోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్నదేవరకొండ మండలం పడమటిపల్లి తండా కు చెందిన అన్నలూరి భావన అలియాస్ పాత్లావత్ బుజ్జి,గిరిజన బాలికలలో ప్రథమంగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫిజికల్ ఎడ్యుకేషన్ లో "హైస్కూలు బాలికల శిక్షణ, ఆటలలో మెరుగు పరచడం" పై డాక్టరేట్ తీసుకున్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ మరియు సీనియర్ ప్రొఫెసర్ మరియు డీన్,ఫాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ ఎల్ బి లక్ష్మీ కాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పిహెచ్ డి పూర్తి చేశారు.భావన గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని గా అవార్డ్ తీసుకొన్నారు. చిన్నతనం నుండి క్రీడలపై మక్కువ గల భావన తాను స్వయంగా పలు జాతీయ క్రీడలలో పాల్గొనటమే కాకుండా,తన 24సంవత్సరాల సర్వీసులో దాదాపు 50 పైన తన విద్యార్థులను జాతీయ క్రీడలకు,1000 పైగా విద్యార్థిని, విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపి పోరోత్సహించారు.ఈ సందర్భంగా భావన మాట్లాడుతూ తన డాక్టరేట్ పూర్తి చేయటం లో సహకరించిన తల్లిదండ్రులకు,బంధు మిత్రులకు,గురువులకు, పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే కుంభం జన్మదిన వేడుకలు



## - యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పుట్ట శివ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 08(నిజం చెపుతాం)భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పుట్ట శివ యాదవ్ ఆధ్వర్యంలో తుక్కాపురం గ్రామంలో 9,10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులు అందజేశారు.భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్,ఎంపిడిఓ కార్యాలయంలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే వివిధ కూడలిలో బస్టాండ్, రైల్వేస్టేషన్, రేణుక ఎల్లమ్మ గుడి ఏరియాలలో ఆహార పోట్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణ కేంద్రంలో కార్యకర్తలతో కలిసి కుంభం జన్మదినం వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లమాస రవి గౌడ్,పుట్ట కృష్ణ యాదవ్,మచ్చ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలి

## - రెడ్డి సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్టాండ్ ఎదుట తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం





చౌటుప్పల్,ఫిబ్రవరి 8(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దిష్టి బొమ్మ దహనం చేశారు. రెడ్డి సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం రెడ్డి సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.స్థానిక మార్కెట్ యార్డు నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో శాంతియుత వాతావరణంలో తరాల నుండి అన్ని వర్గాలతో సంబంధాలు కలిగిన రెడ్డి వర్గాలను తీన్మార్ మల్లన్న దూషించడం దారుణమని అన్నారు.గ్రామాల్లో వరుసలతో పెట్టి పిలుచుకునే సంప్రదాయం రెడ్డి లకు మాత్రమే ఉందన్నారు.కేవలం రాజకీయ లబ్ధి కోసమే తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.రెడ్డిలు తెలంగాణ వాసులు కాదని అన్న మాటలపై రెడ్డి సంఘం నాయకులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు.అనేక సామాజిక ఉద్యమాలకు రెడ్డిల నాయకత్వం వహించారని గుర్తు చేశారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అన్ని వర్గాలతో కలిసి నాటి నిజం పై పోరాడిన చరిత్ర రెడ్డి సామాజిక వర్గ నాయకులకు ఉందని అన్నారు. సామాజిక వర్గంపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలంటే మంచి చేశారు.పోలీసులు కూడా తీన్మార్ మల్లన్నకు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధిగా ఆదర్శంగా ఉండాల్సిన తీన్మార్ మల్లన్న ప్రజా ప్రతినిధి వ్యవస్థకే మచ్చ తెచ్చిన వ్యక్తి అని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలతో గెలిచిన తీన్మార్ మల్లన్న తక్షణమే ఎమ్మెల్సీ ప్రజలకు రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాల్సిన డిమాండ్ చేశారు.తీన్మార్ మల్లన్న నోరు అదుపులో పెట్టుకోకపోతే తెలంగాణ సమాజం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి,ఢిల్లీ మాధవరెడ్డి, కందాల జంగారెడ్డి, చింతల సుధాకర్ రెడ్డి,ఏనుగు మాధవరెడ్డి, మునగాల శివాజీ రెడ్డి,బొమ్మిరెడ్డి వెంకట్రెడ్డి,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,యానాల రాజశేఖర్ రెడ్డి,పిసాటి రవికాంత్ రెడ్డి,బోరెం వెంకట్ రెడ్డి,సురకంటి శంకు రెడ్డి, సుర్కంటి వెంకట్ రెడ్డి,బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మునగాల మహిపాల్ రెడ్డి,బక్క విక్రం రెడ్డి,ఆర్జాల అంజిరెడ్డి,సింగిరెడ్డి ప్రదీప్ రెడ్డి,సుర్కంటి భగవంతు రెడ్డి,కొంతం బుచ్చిరెడ్డి, పల్లె భాస్కర్ రెడ్డి,సాయి రెడ్డి బుచ్చిరెడ్డి,కందగట్ల పద్మారెడ్డి,సుర్కంటి శ్రీధర్ రెడ్డి,గుర్రం మోహన్ రెడ్డి,నారెడ్డి రాజారెడ్డి,భీమిడి బాల్రెడ్డి,కొంతం సీతారాం రెడ్డి,రమణారెడ్డి, గూడూరు నవీన్ రెడ్డి, ఎడ్ల నవీన్ రెడ్డి,చిమ్ముల కృష్ణారెడ్డి,కొసనం రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# దేశ నడిబొడ్డులో భారతీయ జనతా పార్టీ ఘన విజయం

## - రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీదే విజయం
## - దేశమంతా బీజేపీ పార్టీయే..
## - కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పాండురంగారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 08(నిజం చెపుతాం)యాదాద్రి జిల్లా కేంద్రంలోని శనివారం రోజు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...దేశ రాజధాని నడిబొడ్డులో భారతీయ జనతా పార్టీ జన ప్రభంజనం శృష్టించిందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలో కూడా మా బీజేపీ పార్టీ జెండా ఏగురుతుందని బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల పాండు రంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోవు ఎన్నికలలో దేశంలో బీజేపీ పార్టీ మాత్రమే ఉంటుందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా అవినీతికి పాల్పడిన పార్టీలను ప్రజలు కనుమరుగు చేస్తున్నారని ఆయన అన్నారు. దేశం కోసం ప్రజల కోసం పనిచేసే పార్టీ బీజేపీ పార్టీ మాత్రమే అనీ ఆయన తెలిపారు.



# ఎనగంటి తండా గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్,ఇప్ప వెంకటేష్,

చౌటుప్పల్,ఫిబ్రవరి 8(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం ఎనగంటి తండా స్థానిక సంస్థల ఎన్నికల్లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం శనివారం గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ సందర్శించి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి లోని ఉన్నటువంటి స్థితిగతులను తెలుసుకొని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన ఆహార ఇస్తున్నారా,లేరా అని సందర్శించారు.అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాలకు ప్రాథమిక పాఠశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రభుత్వం చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లచ్చు నాయక్,శంకర్ నాయక్,నీలు నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు తోర్పునూరి రవి గౌడ్,మలిగే మల్లేష్, ఎనగంటి తండా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భీష్మ ఏకాదశి సందర్భంగా చిన్నారులచే నృత్య ప్రదర్శన

రాజపేట ఫిబ్రవరి8(నిజంచెపుతాం) రాజపేట మండలం రేణికుంట,రాజపేట సరిహద్దు లో గల శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా చిన్నారుల చేత శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళ నృత్య సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య గురువు కొంపెల్లి భ్రమరాంబ ఆధ్వర్యంలో తమ శిష్య బృందం చే నాగేంద్ర యాదవ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ట్రస్ట్ యాజమాన్యం మాట్లాడుతూ. కూచిపూడి నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించినందుకు గురువు, చిన్నారులను పొగడ్తలతో ప్రశంసించారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు శాలువాతో సత్కరించి, సర్టిఫికెట్స్



మెడల్స్ అందించారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు యాజమాన్యం చుట్టుముట్టు గ్రామాల ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలో పనిచేస్తున్న వారి పిల్లలను స్కూల్లో చేర్పించిన స్కోప్ స్వచ్ఛంద సంస్థ



చౌటుప్పల్,ఫిబ్రవరి 8(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో దాసరి కిషోర్ ఇటుకల బట్టిలో బాలబాలికలు బడికి వెళ్లకుండా ఉంటున్నారని తెలుసుకున్న స్కోప్ స్వచ్ఛంద సంస్థ వారిని బడిలో చేర్పించుటకు డిసిపియు మరియు చైల్డ్ లైన్ వారి సహాయంతో శనివారం ఇటుకల బట్టి వద్దకు వెళ్లి,వారి పేరెంట్స్ తోటి మాట్లాడి వారిని బడిలో చేర్పించేటట్లు ఒప్పించారు.అలాగే బ్రిక్స్ కంపెనీ యజమాని డి.కిషోర్ తో మాట్లాడి వారు బడికి వెళ్లడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఒప్పించారు.వారిని తీసుకుని వెళ్లి కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాలలో 10 మంది పిల్లలను జాయినింగ్ చేశారు.వారు ఎన్ని రోజులు ఉంటే అన్ని రోజులు పాఠశాలలో చదువుకునే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో మాట్లాడి వారిని చేర్పించారు.బడి బయట బాలలను తీసుకొచ్చి బడిలో చేర్పించడం హర్షణీయమని చెప్పారు.బాల కార్మికుల నిర్మల కోసం పనిచేస్తున్న స్కోప్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మేడి యాదయ్య, ఉపాధ్యాయులు,స్కోప్ సోషల్ మొబిలైజర్ బి. నరసింహ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నరసింహుడి సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్





యాదగిరిగుట్ట,ఫిబ్రవరి8(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానాన్ని శనివారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ కుటుంబ సమేతంగా సందర్శించారు.కొండపైకి చేరుకున్న ప్రధాన న్యాయమూర్తికి ఉత్తర ద్వారం వద్ద స్వస్తివచనంతో ప్రధాన అర్చకులు నల్లంతీగల్ లక్ష్మీ నరసింహ చార్యులు ఘన స్వాగతం పలికారు. ప్రధానాలయం ముఖ మండపంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నేరుగా గర్భాలయం కు చేరుకొని స్వయంభు నరసింహ స్వామిని వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ మండపంలో ఆలయ ప్రధాన అర్చక బృందం వేద ఆశీర్వచనం చేయగా, ఈవో భాస్కరరావు స్వామివారి ఫోటో,ప్రసాదం అందజేశారు. ఆయన వెంట జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు, అదనపు ప్రధాన న్యాయమూర్తి సంపూర్ణ ఆనంద్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తదితరులు ఉన్నారు.

# బిజెపి గెలుపు పై హర్షం

వలిగొండ ఫిబ్రవరి 8 (నిజం చెపుతాం) ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పైన భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బొల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి గణంగా విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి, దంతురి సత్తయ్య, రాచకొండ కృష్ణ, కనతల అశోక్ రెడ్డి, మైసోళ్ల నర్సింహా, బచ్చు శ్రీనివాస్, మైసోళ్ల మత్సగిరి, దయ్యాల వెంకన్న, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బుంగమట్ల మహేష్, మందాడి రంజిత్ రెడ్డి, మైసోళ్ల చిన్న మత్సగిరి, కుంభం మహేష్, అమనగంటి శివ, కీర్తి వెంకటేశం, బుంగమట్ల పెద్ద మహేష్, సోమ శ్రవణ్, రాస శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

# పట్టభద్రులకు షరీఫ్ గెలుపు ద్వారానే న్యాయం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 8: -ఉభయగోదావరి జిల్లాల పట్టబద్ధుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా స్వతంత్రంగా పోటీ చేస్తున్న హసన్ షరీఫ్ గెలుపు ద్వారానే పట్ట బద్రులకు న్యాయం జరిగిందని పలువురు వక్తలు తమ అభిప్రాయంను వ్యక్తం చేశారు. శనివారం కాకినాడలోని గాంధీభవన్లో పలు ప్రజాసంఘాల నాయకులు ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో సామాజిక పరిణామం మన బాధ్యత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొని స్వతంత్రంగా పట్టభద్రులు స్థానానికి పోటీ చేస్తున్న షరీఫ్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. శాసనమండలికి జరుగుతున్న ఎన్నికల్లో మెరుగైన సమాజ నిర్మాణానికి నాంది పలకాలని అది షరీఫ్ గెలుపు ద్వారానే సాధ్యమవుతుందని వారు తమ అభిప్రాయంను వ్యక్తం చేశారు. కాకినాడ పరిసర ప్రాంతంలో ఉన్న ప్రైవేట్ కంపెనీలో 75% ఉద్యోగాలు స్థానిక పట్టబద్రులకే ఇవ్వాలని గత ప్రభుత్వం తెచ్చిన చట్టం పూర్తిగా అమలు చేస్తానని షరీఫ్ పేర్కొన్నారు. అలాగే విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా తన గొంతును మండలిలో వినిపిస్తానని షరీఫ్ చెప్పారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాలకు చెందిన నాయకులు ఎడి ఎజాజుద్దీన్, షేక్ బషీర్ అయితా బత్తుల రామేశ్వరరావు, అనంతలక్ష్మి, సుధాకర్, మహదేవ్, నరేష్, మధు తదితరులు పాల్గొన్నారు. సోమవారం షరీఫ్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరవ్వాలని వారు పిలుపునిచ్చారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి8(నిజంచెపుతాం) విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డమీద పాండురంగమన్నారు.శనివారం విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. కృషి,పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని ప్రధానోపాధ్యాయులు పాండురంగం విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ గా మధు శ్రీ, డీఈఓగా హర్షిణి, ఎమ్మెల్యే గా సుశాంత్, అదనపు కలెక్టర్ గా సోనాలిక, ఎంఈఓ గా యశ్వంత్, ప్రధానోపాధ్యాయులుగా భవదీప్, ఉపాధ్యాయులుగా లాస్య,ఉమారాణి,భరత్ గౌడ్,నందకిషోర్ బాధ్యతలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సోమయ్య, సంతోష్,బాలకృష్ణ, వెన్నెల పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పోలీస్ - సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం- .1,20,00,000 కాపాడుకున్న కాకినాడ వాస్తవ్యుడు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) ఫిబ్రవరి 8 :- కాకినాడ పట్టణం, ప్రతాప్ నగర్ కు చెందిన ఎం . విశ్వనాథం అనే 76 సంవత్సరాల వ్యక్తికి తన బ్యాంక్ అకౌంట్ నందు భారీ మొత్తంలో నగదు కలదు. ఆ నగదు వివరాలు గమనించిన సైబర్ నేరగాళ్ళు, 3 రోజులక్రితం ఆయనకు ఫోన్ చేసి, సైబర్ అరెస్ట్ చేస్తున్నామని భయభ్రాంతులకు గురిచేసి గదిలో నిర్బంధించారు. సైబర్ అరెస్ట్ అని చేసిన నేరస్తుల బెదిరింపు కాల్స్ కు భయపడిన విశ్వనాథం ఒక కోటి ఇరవై లక్షల (1,20,00,000) రూపాయలు వారికి బదిలీ చేయటానికి సిద్ధమైనారు. ఆ సమయంలో విశ్వనాథం కి కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్, ఐపీస్ చేసిన సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం గుర్తుకువచ్చి నగదు బదిలీ ఆపినారు. ఇలాంటి సంఘటనలు మరొకరికి జరగకూడదని ఉద్దేశంతో ఆయన వెంటనే టూటౌన్ పోలీస్ స్టేషన్కు వచ్చి సీఐ అప్పలనాయుడు గారికి ఫిర్యాదు చేయటం జరిగింది. విశ్వనాథం మాట్లాడుతూ, కేవలం తాను కాకినాడ జిల్లా పోలీసు వారి సైబర్ అవేర్నెస్ కార్యక్రమం వలన తాను ఒక కోటి ఇరవై లక్షల (1,20,00,000) రూపాయలు నష్టపోకుండా తనకు తాను కాపాడుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు.కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి.బిందు మాధవ్ కి, జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాజన్న సేవలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



వేములవాడ,ఫిబ్రవరి 8, (నిజం చెపుతాం)దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా కరీంనగర్ కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు నమిలికొండ రాజేశ్వర్ శర్మ ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ జి.అశోక్,పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి, ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్,ఆలయ సిబ్బంది ఉన్నారు.

# కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు ) :- కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం జరిగిన ఎన్నికల్లో 12మందితో నూతన కార్యవర్గం ఎంపికైన సంగతి తెలిసిందేభీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి వారి ఆలయంలో గవర్ని%శీ%గ్ బాడీ సభ్యులు స్వాతిప్రసాద్, అంజిబాబు, సాయినాద్ తదితరులు పర్యవేక్షణలో నూతన అధ్యక్షుడు ఆర్వీ. రాజేష్(ఐ. న్యూస్),కార్యదర్శి డి. మోహన్(సిటీ కేబుల్),కోశాధికారి పి.చైతన్య(10టీవీ),ఉపాధ్యక్షులు సిహెచ్. స్.పళ్లంరాజు(ఆంధ్రప్రభ),వి.గోపీనాథ్(ఎస్డీవి),జాయింట్ సెక్రటరీ ఎస్కే.చిష్టి(కెసిసి న్యూస్),డి.ఏడుకొండలు(పెన్ పవర్),కార్యవర్గ సభ్యులు గుండు శ్రీనివాసరావు(హెచ్ఎమ్ టీవీ),ఆకెళ్ళ శ్రీనివాస్(గ్రేటర్ న్యూస్),ఎంవీ. రమణ(సాక్షి టీవీ),అనసూరి సూర్యనారాయణ(టీవీ-9),ఎమ్.సత్యసాయి కిషోర్(99టీవీ),కె.మహాలక్ష్మి(నందిని)(బిఆర్కే టీవీ) క్లబ్ నియమనిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రమాణ స్వీకారం చేసి ప్రమాణ పత్రం సమర్పించారు. నూతన కార్యవర్గానికి ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ, పుల్లా శ్రీరాములు ఆధ్వర్యంలో స్వామి వారి దర్శనం చేసుకొని వేదపండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గవర్ని%శీ%గ్ బాడీ సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

## సొంతి%శీ%టి కల సాకారానికి బడ్జెట్లో ప్రాధాన్యత



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 8 :-పేదలు, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించిందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పెరిగిన అద్దెలతో పేదలే కాకుండా మధ్యతరగతి వర్గాలు కూడా ఆర్థికంగా సతమాతమవుతున్నార న్నారు .కుటుంబ ఆదాయంలో ఎక్కువ భాగం అద్దెలకే చెల్లిస్తున్నారని అన్నారు. దీని నివారణకు గాను ఈ ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రూ. 74 వేల 626 కోట్లు కేటాయించారని అన్నారు. గత ఏడాది బడ్జెట్లో రూ. 46,096 కోట్లు కేటాయించారని అన్నారు. గత ఏడాది కన్న ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 28,530 కోట్లు అదనంగా ఇంటి నిర్మాణానికి కేటాయించిందని అన్నారు. ఇందులో గ్రామీణ ప్రాంతాలలో ఇంటి నిర్మాణానికి రూ. 54 వేల 832 కోట్లు కేటాయించిందని అడబాల తెలిపారు.

# జనసేన పార్టీ కార్యకర్తల కోసం పార్టీ అధిష్టానం సపోర్టు ఉంటుంది....

**- జనసేన పార్టీ కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అధిష్ఠానం ఎల్లవేళలా కృషి చేస్తుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు..**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిరంబ్యురో ( రామరాజు) ఫిబ్రవరి 8 :-కాకినాడ గొడారిగుంటలోని రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ నివాసం వద్ద పంతం నానాజీ, యువనాయకులు పంతం సందీప్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కరప మండల అధ్యక్షులు బండారు మురళీ పుట్టినరోజు వేడుకలు జనసేన నాయకులు, వీర మహిళలు మధ్య ఘనంగా నిర్వహించారు. ముందుగా పంతం నానాజీ దంపతుల వద్ద బండారు మురళీ ఆశీర్వాదం తీసుకుని, అనంతరం కేక్ కట్ చేసారు. ఎమ్మెల్యే పంతం నానాజీ బండారు మురళీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా పలువురు జనసైనికులు మాట్లాడుతూ కరప మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి బండారు మురళీ విశేషంగా కృషి చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మురళీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముద్రగడ రమేష్, నీటి సంఘం అద్యక్షులు గోవిందు రాజులు, జన సేన నాయకులు వీర మహిళలు భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళా ప్రత్యేక రైలును ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఫిబ్రవరి 8: -కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటుచేసిన కాకినాడ- ప్రయాగ్ రాజ్ ప్రత్యేక రైలును శనివారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడ జిల్లా ప్రజల సౌకర్యార్థం మహా కుంభమేళా కు అదనపు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర రైల్వేశాఖ మంత్రి కి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసిన సంగతి విదితమే. కాగా శనివారం మధ్యాహ్నం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ చేరుకుని రైల్వే అధికారులు, ప్రయాణికుల సమక్షంలో జెండా ఊపి రైలు ను ప్రారంభించారు, అనంతరం కాకినాడ నుండి సామర్లకోట వరకు స్లీపర్ బోగి లో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడి కుంభమేళాలో పుణ్య స్థానాలు ఆచరించి క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్ కుంభమేళకు వెళ్తున్న భక్తులకు పండ్లు, బిస్కెట్లు వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ తుమ్మల బాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లాజర్ బాబు నాయకులు నున్న దొరబాబు, మాదేపల్లి శ్రీనివాస్, రావు అక్షయ్, నాగేశ్వరావు, ధనబాబు, మనోజ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన వాలంటీర్



కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 8 :ఉభయ గోదావరి జిల్లా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో సంచలనం నమోదైంది. పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ శివ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తనను మొదటి ప్రాధాన్యత ఓటుకు గెలిపించవలసిందిగా గ్రాడ్యుయేట్ని అభ్యర్థిస్తున్నాడు. నామినేషన్లు పూర్తయ్యేలోగా ఇంకా ఎన్ని సంచలానాలను నమోదు అవుతాయో చూడాలి

# అవయవదానంతో అమరత్వం....

**- డాక్టర్ సిద్ధార్థ**

బాపట్ల ( నిజం చెపుతాం)అవయవదానంతో అమరత్వం పొందవచ్చు. మనుషులు చిరంజీవులుగ మారవచ్చు. ఎందరో జీవితాలలో వెలుగులు నింపవచ్చు. కనుక అవయవదానంపై అపోహలు వీడి, ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.సిద్ధార్థ పిలుపు నిచ్చారు. అవయవ దాతల కోసం దేశవ్యాప్తంగా లక్షలాదిమంది ఎదురుచూస్తున్నారు. అవయవ దానం ద్వారా వారందరికీ పునర్జన్మ ప్రసాదించవచ్చు. మరణం తర్వాత, శరీరదానం వైద్య రంగ పరిశోధనలకు, కొత్త ఆవిష్కరణలకు దోహదపడుతుంది అని శనివారం 'అవయవదానం'పై ఫోరం ఫర్ బెటర్ బాపట్ల వారు ప్రచురించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆర్థిక సహాయం అందించిన గూడూరు మాజీ ఎంపీపీ నునవత్ రమేష్



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 08 నిజం చెబుతాం గూడూరు గ్రామ పంచాయతి పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద నివాసి కొమ్ముల శ్రీను కి పక్కటెముక విరిగి అస్వస్థతకు గురై దవాఖానకు వెళ్లలేని స్థితిలో ఉండగా విషయం తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి సత్వరమే వారు దవాఖాన వెళ్ళడానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5000/- లు అందజేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ శ్రీ నూనావత్ రమేష్ నాయక్ మరియు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ వారితోపాటు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మరియు మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మందుల ప్రవీణ్, మాజీ సిటి యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్, నూకల శ్రీనివాస్ బండారి యుగేందర్ గొడుగు మునేష్, దానబోయిన రాజు, జన్ను నర్సయ్య మరియు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.


# వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి గుడి నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే డా మురళి నాయక్



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 08 నిజం చెబుతాం గూడూరు మండలం లో దామరవంచ లక్ష్మీ తండాలో శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి గుడి నిర్మాణం పనులు పరిశీలించడానికి ఆలయ పూజారి వాంకుడోత్ బంగారి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాధవ రెడ్డి ప్రదీప్ రెడ్డి ఆహ్వానం మేరకు గౌరవనీయులు మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ రావడం జరిగింది. గుడికి ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గడిల రమేష్ ఉపాధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు భూక్య పద్మ వాంకుడోత్ బిక్కు, పార్టీ నాయకులు వాంకుడోత్ వెంకన్న, ధరావత్ ఉపేందర్, నునావత్ వెంకన్న,వాంకుడోత్ రాందాస్, స్వామి, వీరన్న, ఆలయ భక్తులు పాల్గొనడం జరిగింది.

# డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ తనిఖీ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, జి. మురళీధర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి. 8, (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ను శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్, జి మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి వచ్చిన రిఫరల్ కేసులకు, ఫిజియోథెరపీ, వినికిడి లోపం ఉన్న వారికి మానసిక సమస్యలు ఉన్నవారికి, ఆరోగ్య సేవలు అందించాలని, అదేవిధంగా రాష్ట్రీయ బాల స్వస్తి కార్యక్రమం రిఫరల్ చేసిన కేసులు అన్నింటిని ఆరోగ్య సేవలు విధిగా అందించాలని సమయపాలన పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రవణ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డెంటల్ మెడికల్ ఆఫీసర్ వసుమతి,డైట్ మేనేజర్ విగ్నేశ్వర్, సైకాలజిస్ట్ నాగరాజు, స్పెషల్ ఎడ్యుకేటర్ గంగాధర్, ఆడియోలజిస్ట్ శిరీష, స్టాఫ్ నర్స్ మాలత, సోషల్ వర్కర్ బాలాజీ, రాజ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బయ్యారం బ్రిడ్జి వద్ద కోళ్ల వ్యర్థాల తొలగింపు

**- సదరు చికెన్ షాప్ యజమానులకు నోటీసులు జారీ...**
**- పిడిఎస్యు నేత భానోత్ దేవేందర్ ఆందోళనకు స్పందించిన అధికారులు!**

బయ్యారం:ఫిబ్రవరి. 08.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో గల ప్రధాన రహదారిపై నెలకొన్న ఆరోగ్య సమస్యకు పిడిఎస్యు జిల్లా కార్యదర్శి భానోత్ దేవేందర్ సమర్థవంతమైన పోరాటం చేశారు. స్థానిక చికెన్ సెంటర్ యజమానులు ప్రతిరోజూ బ్రిడ్జి పక్కన కోళ్ల వ్యర్థాలను గుంజుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు. దీనిని గమనించిన భానోత్ దేవేందర్ సంబంధిత అధికారులను వెంటనే అప్రమత్తం చేశారు.

**నిజం చెప్తుతాం ఎఫెక్ట్**

## ప్రజా ఆరోగ్యాన్ని పట్టించుకోని అధికారులు - భానోత్ దేవేందర్ కదలికతో స్పందన...

నిత్యం చెత్త వేయడంతో భయంకరమైన దుర్వాసన వ్యాపించి, దోమలు, కీటకాలు పెరిగి, పరిసర ప్రాంత ప్రజలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ వచ్చారు. ఈ విషయంలో అధికారులకు ఫోన్ ద్వారా తన అసహనాన్ని వ్యక్తం చేసిన భానోత్ దేవేందర్, ప్రజల సమస్యలను పట్టించుకోవాలని కోరారు. అంతేగాక, మీడియా ద్వారా ఈ విషయాన్ని మరింతగా ప్రచారం చేసి ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు.

## పత్రికా ప్రచారంతో మేల్కొన్న అధికారులు

**- తక్షణ చర్యలు...**

ఈ ఘటనపై పత్రికల్లో వార్తలు రావడంతో అధికారులు వెంటనే స్పందించారు. చికెన్ సెంటర్ యజమానులకు నోటీసులు జారీ చేసి, ఇకపై వ్యర్థాలను రహదారి పక్కన వేయకుండా హెచ్చరించారు. అదే కాకుండా, గ్రామపంచాయతీ సిబ్బందిని రంగంలోకి దించి, మురికిని పూర్తిగా తొలగించారు.

## "ప్రజలు ప్రశ్నిస్తేనే చర్యలా?'- అధికారులను నిలదీసిన భానోత్ దేవేందర్...

ఈ సందర్భంలో భానోత్ దేవేందర్, "ప్రజలు ప్రశ్నించినప్పుడే పనులు చేయాల్సిన అవసరం వస్తుందా? అధికారుల బాధ్యత ఏంటి?" అంటూ నిలదీశారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అధికారులు నియమించినప్పటికీ, తాము స్పందించకపోతే ఇలాంటి సమస్యలు ఎంతవరకు తీవ్రతను అధిగమిస్తాయని





బయ్యారం మండలంలో అనధికారిక చికెన్ షాపుల కలుష్య ప్రభావం

- కోళ్ల వ్యర్థాలను రోడ్లపై పారవేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి .
- అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తున్న చికెన్ షాపులను తక్షణమే సీజ్ చేయాలి.
- కోళ్ల వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సమస్యను పరిష్కరించాలి.
- సమస్యను పట్టించుకోని సంబంధిత కార్యదర్శులకు నోటీసులు జారీ చేయాలి.
- అదనపు పరిశుభ్రతా చర్యలు తీసుకొని, పరిసరాలను శుభ్రం చేయాలి.
- చికెన్ సెంటర్ లపై నోటీసులు జారీ చేయని కార్యదర్శులను తక్షణమే సస్పెండ్ చేయాలి.
- పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్

బయ్యారం :ఫిబ్రవరి. 07.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తూ, కోళ్ల వ్యర్థాలను నిర్దిష్ట నియమనిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై పారవేస్తున్న చికెన్ షాపులను వెంటనే సీజ్ చేయాలని దేవేందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై చెత్తగా మారుతున్న కోళ్ల వ్యర్థాలు ప్రస్తుతం బయ్యారం నుండి మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారి, ముఖ్యంగా బయ్యారం పాకాల బ్రిడ్జి సమీపంలో,చికెన్ వ్యర్థాల కలుష్యంతో ప్రజలు, అవ్వర్దల, కుళ్ళిన వాసన తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. అనేక చికెన్ సెంటర్లు వ్యర్థాలను తగిన విధంగా నిర్వహించకుండా, నిర్లక్ష్యంగా రహదారిపై పారవేయడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వ్యాపిస్తోంది. దీనివల్ల ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. వర్షాకాలంలో ఈ వ్యర్థాలు నీటిలో కలిసిపడి తీవ్ర పారిశుద్ధ్య సమస్యలకు దారితీస్తాయి. పర్యావరణం కలుషితం కావడంతో పాటు, రోడ్లపై తేమ పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్థానిక ప్రజలు దీని వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రజలు మాత్రమే కాకుండా, వాహనదారులు కూడా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. రోడ్లపై వ్యర్థాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరుగుతున్నాయి సూచించారు. ఈ సమస్యను గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, తగిన చర్యలు తీసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి, బాధ్యులను శిక్షించాలని దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వాన్ని ఒత్తిడికి గురిచేయడానికి ప్రజలు కూడా ముందుకు రావాలని దేవేందర్ విజ్ఞప్తి చేశారు. పర్యావరణం మరింత కలుషితం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను పరిష్కరించడంలో మరింత చురుకుగా వ్యవహరించాలని, లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదని దేవేందర్ హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు, ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించి ప్రతి ఒక్కరూ బా

నిజం చెప్తుతాం Nijam Cheputham Daily Newspaper 08-02-2025 - TS&AP Edition https://www.nijamnews.in/clip/113486

ప్రశ్నించారు.

## తదుపరి చర్యలు - ఇంకోసారి సమస్య రిపీట్ అయితే కఠిన చర్యలు..

అధికారులు స్పందించి, ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే భానోత్ దేవేందర్ దీనిని పూర్తిగా పర్యవేక్షించి, ప్రజలకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలూ కొనసాగితే, మరింత కఠిన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు మేలు చేసే పోరాటాల్లో భానోత్ దేవేందర్ ముందుండి పోరాడుతుండటాన్ని ప్రజలు ప్రశంసిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. "ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే అధికారులు తమ విధి నిర్వహిస్తారు" అని భానోత్ దేవేందర్ స్పష్టం చేశారు.

# ఉద్యాన పంటలు ,అగ్ని ప్రమాదాలు,నివారణ చర్యలు

**జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి, జినుగు మరియన్న.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి. 08, (నిజం న్యూస్). మహబూబాబాద్ జిల్లాలో 75,681 ఎకరాలలో ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ పంటలు సాగులో ఉన్నవని వీటిలో ప్రధానంగా ఆయిల్ పామ్ (8,000 ఎకరాలలో), మామిడి (13,011 ఎకరాలలో), మిర్చి (48,061 ఎకరాలలో), కూరగాయలు, అరటి, జామ, బొప్పాయి, నిమ్మ, పూలు మరియు మల్బరీ సాగులో ఉన్నవని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం నెల్లికుదురు మండలం బంజర గ్రామం లోని ఆయిల్ పామ్ రైతులకు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఆయిల్ పామ్, మామిడి, సపోటా, నిమ్మ, బొప్పాయి, అరటి, నెట్ హౌజులు, తదితర తోటలలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నవని, అలాగే బిందు సేద్య పరికరాలు కూడా అగ్ని ప్రమాదంలో కాలిపోతున్నాయని కావున అగ్ని ప్రమాదాల బారి నుండి ఉద్యాన పంటలను, బిందు సేద్య పరికరాలను రక్షించుకోవాలని వాటిని గల కారణాలను, నివారణ చర్యలను తెలిపారు. యాజమాన్య పద్ధతులు పాటించకుండా వదిలేసిన తోటలు అగ్ని ప్రమాద బారిన పడుతున్నవని, కలుపు, పిచ్చి పూల పొదలతో ఉండే పలు రకాల గడ్డి జాతి కలుపు మొక్కలు బాగా పెరిగి, అగ్ని ప్రమాదలకు కారణమవుతున్నాయని తోటల చుట్టూ మంటలు పెట్టుట, పంట వ్యర్థాలను కాల్చుట, మొదలైనవి వీటికి కారణాలుగా చెప్పవచ్చున్నారు. తోట చుట్టూ ఫైర్ లైన్ ఏర్పాటు చేసుకోవాలి. ఆరు అడుగుల దూరంతో చుట్టూ ఎలాంటి ఎండిన ఆకులు, ఇతర వాటిని లేకుండా తీసివేయాలని, పాదులలో తేమ ఉండేలా చూసుకోవాలని, మల్చింగ్ చేసి, బిందు సేద్యం ద్వారా నీరు పెట్టాలని, ఎప్పటికప్పుడు కలుపు ను నివారించాలని, చెట్లకు ఉన్న పిచ్చి తీగలు, పిచ్చి దొండ తీగలు, ఎండు మండలు, కొమ్మలు, ఎండు పుల్లలు ఒకటి రెండు వర్షాల తరువాత తొలగించాలని, అవసరం లేనికొమ్మలు, గొడుగు కొమ్మలను కూడా వర్షా కాలంలో తొలగించాలని, ప్రూనింగ్, కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ చర్యలు తీసుకొని మొక్కను, చెట్టును ఒక క్రమ పద్ధతిలోపెంచి, కాయ కోతను కూడా సులువుగా చేసుకోవాలని



అంతర పంటలు సాగు చేయాలని, ఎండు ఆకులు, ఇతర వ్యర్థాలను డీకంపోజర్ తో క్రుళ్లే విధంగా చేయాలని, పశు గ్రాసాలు పెంచాలని కూరగాయపంటలు సాగు చేయడం ద్వారా శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించడం ద్వారా వీటి నివారణ కు చర్యలు చేపట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# దామరవంచ గిరిజన గురుకుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్

**- మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి.**
**- విద్యార్థుల పట్ల నిర్లక్షం వహిస్తే సహించేది లేదు.**

గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 08 నిజం చెబుతాం మహబూబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గిరిజన గురుకుల బాలుర వసతి గృహంలో వంటగదిని , విద్యార్థులకు అందించే భోజనాన్ని ,వంటశాలలను ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా "మురళి నాయక్ విద్యార్థులతో మాట్లాడుతూ మీకు హాస్టల్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా .మీకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా మీకు ఉపాధ్యాయులు పాఠాలు సక్రమంగా చెపుతున్నారా అని అడిగి అక్కడే ఉన్న హాస్టల్ సిబ్బంది ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయి కావున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూసుకోవాల్ని. అంతేకాకుండా విద్యార్థుల పట్ల వారికి అందిస్తున్న భోజనం పట్ల నిర్లక్షం వహిస్తే సహించేది లేదనిహెచ్చరించారు .విద్యార్థులకు ఉన్న సమస్యల పట్ల నిర్లక్షం వహిస్తున్న సంభందిత అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అధికారులు జిల్లా నాయకులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ససుప సుదర్శన్ కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు బిక్కు కందికట్ల ఉపేందర్ పబ్బోజు రాజు దారం జానీ షేక్ రఫీ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు గూడూరు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..





# ఢిల్లీ పీఠంపై బీజేపీ..

**- 27 సంవత్సరంల తరువాత ఢిల్లీని కైవసం చేసుకున్న బీజేపీ..**
**- హర్షం వ్యక్తం చేసిన బిజెపి బయ్యారం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**



బయ్యారం :ఫిబ్రవరి. 08.(నిజం చెపుతాం ) బయ్యారం మండలంలో మెయిన్ రోడ్ సమీపంలో బయ్యారం మండలం బిజెపి అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో బిజెపి 48 స్థానాలు గెలుచుకొని ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బాణాసంచా కాల్చి ఆనందాన్ని కార్యకర్తలతో పంచుకున్నారు. ఇదే మాదిరిగా తెలంగాణలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బీసీ అధ్యక్షుడు చంద్రయ్య, బిజ్జా కనకయ్య, తుమ్మల శ్రీనివాస్, ఊకే రామ్మూర్తి, దాసరి క్రాంతి, పొడుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారాయి కేంద్రాలపై పోలీస్ మరియు ఎక్సైజ్ ఉమ్మడి దాడులు...

**- 400 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం10 లీటర్ల నాటుసారా స్వాదీనం ఇద్దరిపై కేసు నమోదు**
**- నాటు సారాయి తయారు చేసిన రవాణా చేసిన నల్ల బెల్లం అమ్మిన కఠినంగా శిక్షింపబడతారు**
**- గూడూరు సిఐ జి సూర్య ప్రకాష్ - ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి,**

గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 08 నిజం చెబుతాం గూడూరు మండలం ఎర్రగుంట మరియు సురేష్ నగర్ తండాలో గుడుంబా స్థానాలపై దాడులు నిర్వహించిన పోలీస్ శాఖ ఎక్సేంజ్ శాఖ గూడూరు సిఐ జి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంటు వి బి కమలహాసన్ రెడ్డి ఆదేశాలు, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మరియు వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ఆదేశాల మేరకు గూడూరు సీఐ జి.సూర్య ప్రకాష్ మరియు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి, గూడూరు ఎస్సై బి.గిరిధర్ రెడ్డి మరియు ఎక్సైజ్ ఎస్ ఎస్ రాజేశ్వరి ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని ఎర్రకుంట తండా మరియు సురేష్ నగర్ తండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై ఉమ్మడిగా దాడులు చేయడం జరిగింది. ఈ దాడులలో 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 10 లీటర్ల నాటు సారాయిని, 30 కిలోల బెల్లం, 2 కిలోల పటిక స్వాధీనం చేసుకుని ఎర్రకుంట తండా కు చెందిన ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగింది. తదనంతరం సీఐ గారులు మరియు ఎస్సై గార్లు ఎర్రకుంట తండా మరియు సురేష్ నగర్ తండా వాసులకు నాటు సారాయి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ జి. సూర్య ప్రకాష్ మాట్లాడుతూ నాటు సారాయి తయారుచేసిన, రవాణా చేసిన, అమ్మిన అలాగే నాటు సారాయికి నల్ల బెల్లం అమ్మిన, రవాణా చేసిన మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబడతారని అలాగే గంజాయి, డ్రగ్స్ లాంటి వాటి వలన యువత చెడిపోవద్దని మంచిగా చదువుకొని సన్మార్గంలో నడవాలని సూచించడం జరిగింది. ఈ దాడులలో గూడూరు సిఐ జి.సూర్య ప్రకాష్ ఎక్సైజ్ సిఐ ఎన్ బిక్షపతి గూడూరు ఎస్సై బి.గిరిధర్ రెడ్డి మరియు ఎక్సైజ్ ఎస్సై శ్రీమతి ఎస్ రాజేశ్వరి మరియు పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.





## బీజేపీకి జై కొట్టిన ఢిల్లీ ప్రజలు...

**- అప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లు**
**- బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 8(నిజం న్యూస్ )భారత ప్రధాని నరేంద్ర మోడీ గారితో నే మేమంతా అని చాటిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు అని డిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు అనంతరం నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్ చౌరస్తాలో శనివారం ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందంజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో.... భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి నరసింహా రాములు, రూరల్ మండలం అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్ సీనియర్ నాయకులు రవీందర్ సింగ్ (చిన్న ), కోమల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్ బిజెపి పట్టణ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, పొనుగోటి రవీంద్ర చారి, ముత్యం శ్రీనివాస్, మల్లాజీ నరేందర్, మల్యాల సాంబమూర్తి, కందగట్ల నాగరాజు, మురహరి విజయ్, బీజేవైఎం జిల్లా నాయకులు అచ్చ దయాకర్,శ్రీనివాస్, తప్పెట్ల సతీష్, చిలువేరు అన్వేష్ , బానోతు రాజేందర్, గట్ల సాయి, తొటం నిశాంత్, రాకేష్, అశోక్ సామల ప్రవీణ్ కుమార్,పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు

తొర్రూర్ ఫిబ్రవరి 08(నిజం చెప్పుతాం) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలిచిన సందర్భంగా తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద పాటకులు కాల్చి స్వీట్స్ పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తొర్రూరు అర్బన్ అధ్యక్షులు మాట్లాడుతూ బిజెపి 27 సంవత్సరాల తర్వాత ఈ రోజు అధికారం చేపట్టడం చాలా సంతోషం కలిగించే అంశంగా చెప్పవచ్చు అని అన్నారు. ఇంతటి చారిత్రాత్మక విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లోజిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శిలు కాగు నవీన్,ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు శీలం శ్రీనాథ్, బీజేవైఎం కాలేజ్ కన్వీనర్ నూకల నవీన్,జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,పులెందర్,మండల నాయకులు గడల శేఖర్,గట్ల భరత్, జలగం రవి,విష్ణువర్ధన్ చారి,గంధం రాజు, సత్యనారాయణ,చలపతి రాజు,సందీప్,జగదీశ్, శ్రీకాంత్,శివ,ఉదయ్,సారయ్య, మహేష్,విజయ్ కుమార్, శ్రీనివాస్ చారి,సందీప్, రాజశేఖర్,కొంపెల్లి హరీష్,తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ జరిగే ధర్నాను జయప్రదం చేయండి...

**- ఫిబ్రవరి 10 చలో ఇందిరాపార్క్**
**- ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా నాయకులు బొల్లం అశోక్.**

తొర్రూరు ఫిబ్రవరి08(నిజం చెప్పుతాం)పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 10వ తేదీన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక మహబూబాబాద్ జిల్లా నాయకులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం రోజు తొర్రూర్ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక మండల ముఖ్య నాయకుల సమావేశం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు సోమిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పీ చట్టం తెచ్చేది లేదని, అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1వ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ స్పష్టం చేసింది. ఎరువుల సబ్సిడీలో కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమైందని, రైతుల ఆత్మహత్యలు నివారించడానికి రుణ విమోచన చట్టం ప్రకటించలేదు, రుణమాఫీ మాటే ఎత్తలేదనీ, 2 లక్షల కోట్లు కేటాయించాల్సిన గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేవలం 86 వేల కోట్లు కేటాయించి, కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపుకుందని వారు కేంద్ర ప్రభుత్వాన్నిఎద్దేవా చేశారు. భారతీయ భీమా రంగంలో 100% ఎస్బిఐ ప్రకటించి విదేశీ కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు ప్రభుత్వం నిసిగ్గుగా సిద్ధమైందని వారు ఈ సందర్భంగా అన్నారు. విద్యుత్ రంగాన్ని కూడా ప్రైవేటీకరించాలని ప్రతిపాదించడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజల పొదుపును స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పజెప్పడం దేశభక్తి కాదు విదేశీ భక్తి అని వారు ఎద్దేవా చేశారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గాని ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదల గాని బడ్జెట్లో ఎటు పార్టీ ప్రతిపాదనలు లేవు పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోర్సును అమలు చేయాలని సరళీకృత విధానాలు అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించడం దుర్మార్గమని వారు అన్నారు. 16% జనాభా ఉన్న ఎస్సీలకు కేవలం ఐదు శాతం .,15% ఉన్న మైనార్టీల సంక్షేమానికి 0.05% మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించి చేతులు దులుపుకున్నదని, బీసీ సంక్షేమం ఊసే లేదు. స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధికి కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేతి వృత్తులకు



కూడా బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ స్కీములకు ఎలాంటి నిధులు కేటాయించకుండా బడ్జెట్ ముగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్పొరేట్ల సంక్షేమం కోసం కాకుండా, పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టే బడ్జెట్ కావాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10వ తేదీన ఇందిరాపార్క్ ముందు జరిగేటువంటి ధర్నాకు అన్ని రంగాల కార్మికులు, ప్రజాసంఘాలు నాయకులు, ప్రజలు, అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ ధర్నాను జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యకుబ్, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మార్క సాంబయ్య, పిఎన్ఎం మండల కార్యదర్శి బోర స్వామి, కెవిపిఎస్ మండల కార్యదర్శి డోనక దర్గయ్య, కేజికేస్ మండల నాయకులు దొమ్మటి సోమయ్య, సాయిమల్లు, సుధాకర్, తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "కాకతీయ కళావేదిక ప్రధమ వార్షికోత్సవ వేడుకలు




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 8(నిజం న్యూస్ ) "కాకతీయ కళావేదిక ప్రధమ వార్షికోత్సవ వేడుకలు"సిటిజన్ క్లబ్ నందు అంగరంగ వైభవములతో జరిగాయి . ఇట్టి సాంస్కృతిక వేడుకలకు కళాభిమానులు ప్రత్యక్షంగా తిలకించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథి గా విచ్చేసిన అభినవ ఘంటసాల గా దేశ,విదేశాల్లో పేరు ప్రఖ్యాతులు ఘడించిన "శ్రీ తాతా బాల కామేశ్వర రావు ( ఇదే పేరుతో యూట్యూబ్ లో ఉంది )ఆలపించే కమనీయ గీతాలు మంత్రముగ్దులను చేసాయి . మరియు కుమారి పరంజ్యోతి గారి శిష్య బృందంచే నాట్య ప్రదర్శన,శ్రీ రాజు మెజీషియన్ చే ఇంద్రజాల,మహేంద్ర జాలము,బాబర్ గారి మిమిక్రీ,తో పాటు, కొండా రంగనాథ్ గారి వాయిద్య బృందం చే లైవ్ ఆర్కెస్ట్రా లో మన సుమధుర గాయనీ గాయకుల రమణీయ గీతాలు కనువిందు చేసాయి .

## ఒత్తిడిని జయించడానికి మార్గమే - ధ్యానం



భూపాలపల్లి (నిజం చెపుతాం) ఫిబ్రవరి 8: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో విద్యార్థులకు సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం -సుభాష్ కాలనీ వారు ధ్యానం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడి జయించవచ్చని, ఆరోగ్యంగా ఉండడం ద్వారా మనం లక్ష్యాలను సాధించవచ్చని ధ్యానం ద్వారా ఆహ్లాదకరమైనటువంటి జీవితాన్ని గడపవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్ .రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ధ్యానం పై అవగాహన కల్పించడానికి విచ్చేసిన సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులు విద్యతో పాటు మానసిక ఒత్తిడిని జయించడానికి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని కావున ప్రతి ఒక్కరు నిత్యం ధ్యానం చేయడం ద్వారా మనం అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. అవగాహనలో భాగంగా విద్యార్థులకు ధ్యానం ఎలా చేయాలో ప్రదర్శించి చూపించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**- వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 08 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని,యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు.ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు.యువకులుఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని ఆ య ం న అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి,మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవికి తప్ప ప్రజాసేవకు విరమణ లేదు

**- వనపర్తి శాసనసభ్యు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 08 (నిజం చెపుతాం)ప్రభుత్వ ఉద్యోగులకు వారి పదవికి విరమణ ఉంటుందని వారు చేసే ప్రజాసేవకు మాత్రం విరమణ ఉండదని శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయవచ్చునని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు,గోపాల్పేట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన రమాకాంత్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




పాల్గొని ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్ దంపతులను ఆయన శాలువాలతో సత్కరించారు ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు పదవి విరమణ పొందిన రమాకాంత్ శేష జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేయాలని ఆయన సేవలను తాము ఎల్లవేళలా సద్వినియోగం చేసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం ఆయన పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రముఖ వైద్యులు భూపేష్, మండల నాయకులు సత్య శీలా రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి గుడి నిర్మాణం కోసం పదివేల రూపాయలు విరాళం

**- అందించిన బ్లాక్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నునవత్ శీను నాయక్**

గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 08 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ లో లక్ష్మీ తండాలో వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి గుడి నిర్మాణం కోసం దామరవంచ గ్రామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ శ్రీను నాయక్ పదివేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ ప్రసాద్ వాంకుడోత్ వెంకన్న జరుపులా సుందర్ ఆలయ పూజారి వాంకుడోత్ బంగారి తదితరులు పాల్గొన్నారు



## ఇళ్ల మధ్యలో ఉన్న పాడుపడ్డ ఇల్లును తొలగించిన శ్రీ హరి రాజు

శ్రీరంగాపూర్ మండలం రిపోర్టర్ 08 (నిజం చెపుతాం)శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఇళ్ల మధ్యలో... చాలా కాలంగా పాడుపడ్డ పాత ఇల్లు లోంచి విషపూరిత పాములు మరియు తేల్లు వస్తున్నాయి.. ఆ పాత ఇల్లు ను తొలగించమని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న కి తెలుపగా.. ఆశన్న గారు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు కి చెప్పారు.వెంటనే శ్రీ హరి రాజు తన సొంత ఖర్చులతో.. జేసీబీ మరియు ట్రాక్టర్లతో ఆ పాడుపడ్డ పాత ఇల్లు ను తొలగించడం జరిగింది.చెప్పిన వెంటనే స్పందించిన హరి రాజు కి మరియు జె ఆశన్న కి అంబేద్కర్ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.



# కుట్టుశిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 08 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలాజీ నగర్ లో గల కుట్టుశిక్షణ కేంద్రాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన నిర్వాహకురాలు హసీనాతో శిక్షణ కేంద్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు.గతంలో రామానంద తీర్థ స్వచ్ఛంద సంస్థ వారు ఈ కేంద్రంను ఏర్పాటు చేశారని తదనంతరం తామే కొనసాగిస్తూ నేటి వరకు 2 నుంచి 3వేల మంది మహిళలకు కుట్టు శిక్షణను ఇచ్చామని ప్రస్తుతం ఈ కేంద్రంలో 30 కుట్టుమిషన్లు ఉన్నాయని ఇందులోను ఆత్యాధునికంగా లోడింగ్, కాలర్, కాజా, బటన్, కుట్లను కుట్టేందుకు సైతం మిషన్లు ఉన్నాయని ఆమె తెలిపారు.ప్రస్తుతం రెడీమేడ్ దుస్తులకు దీటుగా తాము కూడా డ్రస్సులు కుదుతున్నామని తమకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉండేలా చూడాలని వారు ఎమ్మెల్యే ని కోరారు.ఇందుకు సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే కొత్త శిక్షణ కేంద్రాన్ని బలోపేతం చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మహిళలకు హామీ ఇచ్చారు.

# ఢిల్లీ పీఠం కైవసం చేసుకున్న భారతీయ జనతా పార్టీ

**- వెంకటేశ్వర్ రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 08 (నిజం చెపుతాం)ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో ఢిల్లీ పీఠం కైవసం చేసుకున్నా భారతీయ జనతా పార్టీ నేడు భారతీయ జనతా పార్టీ ప్రజల్లో విశ్వాసం నరేంద్ర మోడీపై నమ్మకం ఉంది కాబట్టి ఢిల్లీ గడ్డ పై కాషాయ జండా ఎగిరింది.అవినీతి అంతం బీజేపీ పంతం ఢిల్లీ లో చివరికి ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ ఓటమిపాలయ్యారు ఇతను పై పరవేష్ వర్మ గెలిచారు మరియు మనిషిసోడియ కూడా ఓటమి పాలయ్యారు ఢిల్లీ ప్రజలు ఉద్యోగస్తులు మేధావులు కర్షకులు కార్మికులు మహిళలు మైనార్టీలు పెద్ద ఎత్తున బిజెపికి స్వాగతం ఓట్లు వేశారు ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి బాగోతాలు ప్రజలు గ్రహించారు లిక్కర్ స్కాం మరియు ఇంకా చాలా అవినీతి చేశారు ప్రజలు గ్రహించి బిజెపికి పట్టం కట్టారు నరేంద్ర మోడీ యొక్క కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న వ్యక్తికి ప్రజలు పట్టం కట్టారు దేశంలో సుభిక్షంగా సురక్షితంగా పరిపాల కొనసాగుతా ఉంది ఢిల్లీ ప్రజల కోసం తప్పకుండా సుపరిపాలన ప్రజలకు ఇచ్చిన మాట కోసం తప్పకుండా పని చేస్తామని హామీ ఇచ్చినందుకే ప్రజలు ఓట్లు వేశారు కాబట్టి ఈ సందర్భంగా అఖిలభారత అధ్యక్షుడు జేపీ నడ్డా సూచనలు సలహాలు అమిత్ షా ఆలోచన విధానాలు కలిసేటట్టుగా పనిచేసే ఢిల్లీ పీఠం మీద కమలం జెండా ఎగిరింది అని సందర్భం గుర్తుచేస్తూ అక్కడ ఓట్లు వేసిన ప్రజలకి ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు పూర్తి మెజార్టీ 47 సీట్ల పైగా సాధించింది కాంగ్రెస్కు జీరో బిజెపి ఎప్పుడు ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది అందుకు ప్రజలు పట్టం కట్టారు. రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు

# మినిస్టర్ ని మర్యాదపూర్వకంగా సన్మానించిన పాలేరు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

పాలేరు ఫిబ్రవరి 8 నిజం చెబుతాం న్యూస్,,పాలేరు నియోజకవర్గం,కూసుమంచి మండలం స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ మరియు డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.నూతన కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారితో



పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి, కొక్కు.రాజు,సత్తార్ తదితరులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి దగ్గర టోల్గేట్ బాదుడు

**- జడ్చర్ల -ఖమ్మం జాతీయ రహదారిపైనూతనంగా ఓపెన్ చేసిన టోల్గేట్.**

**- 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వారందరికీ టోల్ ఫ్రీగా ఇవ్వాలి.**

**- స్వచ్ఛంద సామాజిక కార్యకర్త ,యారవ సురేష్ చౌదరి.**

నేరేడుచర్ల ఫిబ్రవరి 8 ( నిజం చెపుతాం న్యూస్)నేరేడుచర్ల మండల పరిధిలోని చిల్లపల్లి టోల్గేట్ చెప్పా పెట్టకుండా ఓపెన్ చేసి నేరేడుచర్లమండల పరిధిలో ప్రతి ఒక్కరికి టోల్గేట్ వసూలు చేస్తున్న దృశ్యం.టోల్గేట్ చుట్టుపక్కల పరిధిలో 20 కిలోమీటర్ల దూరం టోల్ ఫ్రీ ఇవ్వాల్సిన రూలు ఉన్న చెపాపెట్టకుండా టోల్గేట్ వసూలు చేస్తున్న దృశ్యం. గతంలో టోల్గేట్ ఉన్నప్పుడు పాత పద్ధతి ప్రకారం 20 కిలోమీటర్ల పరిధి వరకు నేరేడుచర్ల వాసులకు ఎలాగైతే నేరేడుచర్లమండల పరిధిలో ఫ్రీ ఇచ్చారో అదే



విధంగా ఇప్పుడు కూడా ఇవ్వాలని మండల పరిధిలోని స్వచ్ఛంద సామాజిక కార్యకర్త యారవ సురేష్ చౌదరి నేరేడుచర్ల మండల పట్టణప్రజలు కోరుతున్నారు.నేరేడుచర్ల మండలం , పట్టణ,వారికి ఫ్రీ ఇవ్వకపోతే ప్రతి ఒక్కరు ధర్నాకు దిగాల్సిందిగా కోరుతున్నాను.వెంటనే నేరేడుచర్లలో కారు, ఫోర్ వీలర్స్ ఉన్న ప్రతి ఒక్కరూ ఆదివారం మీటింగ్ పెట్టి టోల్గేట్ వద్ద ధర్నా చేయవలసిందిగా కోరుతున్నాను.

# కరివిరాలలో ఘనంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



తుంగతుర్తి ఫిబ్రవరి 8 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాన్ లో నూతనంగా నిర్మించిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం రోజున సీతారాములకు ఆలయ అర్చకులతో ఘనంగా కళ్యాణ మహోత్సవ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**- మండల,పట్టణ ఎస్సీ .సెల్ కాంగ్రెస్ పార్టీనాయకులు.**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 8 ( నిజం చెపుతాం న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం కోసం అసెంబ్లీ సమావేశాలలో ఆమోదించడం జరిగింది. శనివారం రోజున మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,నీటిపారుదల %ఽ% రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలోమాజీ జెడ్పిటిసి రాపోలు నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరిప్రకాష్ లు మాట్లాడుతూ...గత ఆగస్టు నెలలో ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రాలకు అప్పగిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి



ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వర్గీకరించేందుకు అసెంబ్లీ సాక్షిగా ఆమోదించినందుకు వారికి మాదిగ జాతి తరపున పాదాభివందనాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. మాదిగలకు న్యాయం చేస్తూ వర్గీకరణ బాధ్యతలు మోస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఈ సందర్భంగా జాతి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్



అధ్యక్షులు భార్గవ్ సైదులు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా రామకృష్ణ(ఆర్కె) , మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ సిద్ధపంగ సైదులు , పాండు నాయక్ , కాంగ్రెస్ పార్టీ మచ్చ గోపాల్ , పల్లె భాస్కర్ , మహేష్ వీరబాబు , వెంకటేష్ , వెంకన్న , దార వెంకటేష్ , కర్ణాకర్ , నరేందర్ , వడ్లమూడి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బండరాయిపాకుల గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**- అంబేద్కర్ యువజన అధ్యక్షులు మిద్దె నరసింహా**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 08 (నిజం చెపుతాం)నేడు వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి ని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మిద్దె నరసింహ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. బండరాయిపాకుల గ్రామంలో 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ లేక సర్పంచి ఎంపీటీసీ పదవులు అనుభవించలేదు కావున రేపు రాబోయే లోకల ఎలక్షన్లు ఎంపీటీసీ సర్పంచ్ ఎలక్షన్లు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మెల్యే ని కలవడం జరిగింది. మరి వారు కూడా సానుకూలంగా స్పందించి నేను కూడా గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లి మా వంతు ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘము ఉపాధ్యక్షులు బంగారయ్య ప్రధాన కార్యదర్శి మిద్దె రాములు గారు మరి బీఎస్పీ వనపర్తి ఉపాధ్యక్షులు మిద్దె మహేష్, సి పి యు ఎస్ ఐ రాష్ట్ర నాయకులు మిద్దె రాములు మరియు అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు తలారి బాలరాజు పూర్ణ గంటి మహేందర్, మిద్దె లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది

# అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి

**- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి.**

**- వారి నివాసంలోకుటుంబ సభ్యులను పరామర్శించిన.**

**- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి .**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 8 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల 23 సంవత్సరాల మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి అకాల మరణం చెందటం జరిగింది. శనివారం వారి నివాసంలోకుటుంబ సభ్యులను పరామర్శించిన కోదాడ శాసనసభ సభ్యురాలు ఎమ్మెల్యే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి , శనివారం మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి గారి నివాసంలో దిగువంత మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ 23 ఏళ్ల కాలం పాటు సర్పంచ్ పదవి చేసిన సీతారామ రెడ్డి గారునేరేడుచర్ల పట్టణ ప్రజలు కు ఎన్నో సేవలు అందించారని వారందరితో ఆప్యాయతంగా పలకరించటం ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే ఆ సమస్యను తీర్చడంలో మాజీ సర్పంచ్ కొణతం సీతారామరెడ్డి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేవారు కాంగ్రెస్ పార్టీ కి 23 సంవత్సరాల సర్పంచిగా చేసిన కొణతంసీతారాం రెడ్డి మరణించడం బాధాకరమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిఅన్నారు . శనివారం రోజు మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి నివాసంలో వారి భార్యను , కుమారుడు కొణతంనారాయణరెడ్డిని కుమారులను కుమార్తెలు అల్లులను మన వాళ్ళు మనవరాలను పరామర్శించారు కోదాడఎమ్మెల్యే పద్మావతి రెడ్డి .నా తరపున, హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,తరపున .మాజీ సర్పంచ్ సీతారాం రెడ్డి ఆత్మకు శాంతి చెకూరాలని అన్నారు,వారికుటుంబ సభ్యులకుప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, వ్యవసాయసహకార



సంఘం డైరెక్టర్ దేవులపల్లిశంకరాచారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం చిన్న సీతారాం రెడ్డి, బైరెడ్డి జితేందర్ రెడ్డి, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, కొనతం ఆదిరెడ్డి, రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సైదిరెడ్డి, రమావత్ పాండు నాయక్,, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతృత్వ విధానాలను ఖండిస్తూ ట్రంప్ దిష్టిబొమ్మ దహనం..

**- సయ్యద్ హుస్సేన్ సి.పి.ఐ .ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి..**

నేరేడుచర్ల ఫిబ్రవరి ,8 (నిజం చెపుతాం న్యూస్): అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులకు ట్రంప్ కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి ఒక టాయిలెట్ ఉన్న విమానంలో 250 మందిని పంపించడాన్ని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నేరేడుచర్ల చౌరస్తాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రంపు అమెరికా అధ్యక్షుడు అయ్యాక ప్రపంచ పోలీసుగా మారి ప్రపంచ దేశాల్ని తన ఆధిపత్యంలో ఉంచుకునేందుకు మరో హిట్లర్ లాగా ప్రవర్తిస్తూ వలసవాదులను దేశం నుండి బయటకు పంపించే భాగంలో భారతీయులను అతి దారుణంగా కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి ఒకే ఒక టాయిలెట్ ఉన్న విమానంలో పంపించడానికి ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు విశ్వగురు మోడి ట్రంప్ కు బానిసగా మారి భారతదేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతూ భారతీయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ట్రంప్ ను వ్యతిరేకించేది పోయి అతనితో కలిసి ఐక్యవేదికల్లో పాల్గొనడానికి సిద్ధమవుతున్నాడు మోడీ విధానాలను ఖండిస్తూ , అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కంపు చేస్తారని ప్రతి ఒక్కరుఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం అంబటి బిక్షం, హుజూర్నగర్ కోదాడ సంయుక్త కార్యదర్శి వాసపల్లయ్య, పి ఓ డబ్ల్యు హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షురాలు చందన బోయిన లక్ష్మి, ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, పిడిఎస్యు నాయకులు రెడ్డిపల్లి వినయ్, మాతాంగి విజయ్, రజాక్ సయ్యద్, ఉబపల్లి సైదులు, శ్యామల నాగేంద్ర మాలాంబి జానీ బేగం తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి



గరిడేపల్లి ఫిబ్రవరి 8 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగింది. శనివారం రోజు జరిగిన ఈ సమావేశానికి టౌన్ అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ రాజ్యాలు మారిన రాజులు మారిన భవన నిర్మాణ కార్మికుల స్థితిగతులు మారలే. సరియైన పనులు లేక పట్టణాలకు వలసలు వెళుతున్నారు. ఉన్న అర కూర పనులకు ఇసుక లేక భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉన్నది. ఉపాధి కల్పించి భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్ని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాం. ఈ సమావేశంలో ఉపేందర్, నరహరి, వెంకన్న, నాగరాజు, వెంకటేశ్వర్లు, గోపి, సైదా హుస్సేన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబరానంటిన భాజపా విజయోత్సవ సంబరాల



గరిడేపల్లి ఫిబ్రవరి 8 (నిజం చెపుతాం) నరేంద్ర మోడీ సారాధ్యంలోని భారతీయ జనతా ప్రభుత్వం ఢిల్లీలో సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని గరిడేపల్లి మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. శనివారం రోజు భాజపా మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంక్షేమం, ప్రజా హితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీని అక్కున చేర్చుకుని ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీదే అధికారం అన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పోలిశెట్టి అంజయ్య, రామినేని కృష్ణయ్య, నాయకులు చిత్తలూరి సోమయ్య, ఎడవల్లి బాటసారి, నర్సింగ్ నాగ సైదులు, బొమ్మ బాలకృష్ణ, అనంత గురువయ్య, తాళ్ల నరేష్, మోదాలగంగాధర్, గంద్ర వెంకటరెడ్డి, బాలు తదితరులున్నారు.

# ఢిల్లీలో బిజెపి విజయం పట్ల సంబరాలు



తుంగతుర్తి ఫిబ్రవరి 8 నిజం చెపుతాం బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రా వ్ మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన ఎలక్షన్ లో బిజెపి పార్టీ విజయం తో నరేంద్ర మోడీ నాయకత్వం మరింత బల పడింది అని, యువత మేధావులు నరేంద్ర మోడీ వైపే ఉన్నారని మరొకమారు రుజువైనది పేర్కొన్నారు. లిక్కర్ రాజకీయా ని కి నేటితో చరమ గీతం పాడారు అని అన్నారు కాంగ్రెస్ పరిస్థితి రోజు రోజు కు దిగజారుతుంది అని అన్నారు తెలంగాణ లో వచ్చే ఏ ఎన్నికల్లో అయినా బిజెపి విజయం సాధిస్తుంది అన్నారు. రావణ సంస్థ కథ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడి లాగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు మండల అధ్యక్షులు నారాయణదాస్ నాగరాజు కత్తుల నరేష్ సుధాకర్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీనివాస వాటర్ ప్యూరిఫైయర్స్ షోరూం ప్రారంభోత్సవం

**- మంచి లాభాలతో వ్యాపార రంగంలో రాణించాలి-**

**- సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్-**






కోదాడ,ఫిబ్రవరి 08 (నిజం చెబుతాం)కోదాడ పట్టణం హుజూర్నగర్ రోడ్ లో ఎస్ ఆర్ ఎం స్కూల్ ఎదురుగా శ్రీ శ్రీనివాస వాటర్ ప్యూరిఫైర్స్ నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ప్లాంటును ప్రారంభించటానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కే ఎల్ ఎన్ ప్రసాద్ గౌడ్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కోదాడ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటి కోసం మిషనరీ పరికరాలను అందుబాటులోకి ప్లాంటును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర గాని కాశయ్య గౌడ్, బెల్లంకొండ గోవర్ధన్ గౌడ్, కొండ ఉపేందర్ గౌడ్, వేదశ్రీ వెంకటేశ్వర్లు గౌడ్, షాపు యాజమాన్యం మిరియాల శ్రీను గౌడ్, మిరియాల గోవర్ధన్ గౌడ్ తదితరులు బందుమిత్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్ ఫిబ్రవరి 8 నిజం చెపుతాం న్యాస్వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ కుటుంబాల కులి అండదండగా ఉంటున్న మన ప్రియతమ నాయకులు మంత్రి ఉత్తమన్న,పద్మావతి అమ్మవారిద్దరి ఆధ్వర్యంలో రెండునియోజకవర్గాలు అభివృద్ధి పథంలో
దూసుకుపోతున్నాయని ఇది ఈ ప్రాంత ప్రజల అదృష్టమన వారఅన్నారుహుజూర్ నగర్ పట్టణానికి వివిధ కార్యక్రమాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్ కోదాడ శాసనసభ సభ్యురాలు మంత్రి ఉత్తమ్ ధర్మపత్నిఉత్తమ్ పద్మావతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వివిధ కార్యక్రమాలలో మేడం పాల్గొన్న నాయకులు టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీలి ఎండి.అజీజ్ పాషా,తన్నీరు మల్లికార్జున్,సమ్మెట సుబ్బరాజుఎంపి అబ్దుల్ మజీద్,యూసుఫ్ జక్కుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# బ్రిలియంట్ అంటే పేరు కాదు సార్.... బ్రిలియంట్ అంటే బ్రాండ్ సర్

కోదాడ, ఫిబ్రవరి 08(నిజం చెపుతాం) హైదరాబాదులో బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో ఇంగ్లీష్ క్లబ్ యాక్టివిటీలో సత్తా చాటిన కోదాడ బ్రిలియంట్ విద్యార్థులు ఆనవాయితీగా వస్తున్న బ్రిలియంట్ విద్యాసంస్థల ఇంగ్లీష్ లిట్రరీ కాంపిటీషన్ లో కోదాడ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ బ్రిలియంట్ ఇది పేరు కాదు బ్రాండ్ ఆల్ రౌండ్ డెవలప్మెంట్ బ్రాండ్... మొత్తం 60 బ్రాంచ్ లకు స్కూల్ లెవెల్ లో జోనల్ లెవెల్ లో అలాగే స్టేట్ లెవల్లో అన్ని విభాగాల్లో పోటీ పడడం జరిగింది విద్యార్థులు తమదైన శైలిలో బ్రిలియంట్ బ్రాండ్ నిరూపించారు. స్టేట్ లెవెల్ లో అన్ని బ్రిలియంట్ బ్రాంచులకు దీటుగా కోదాడ బ్రిలియంట్ విద్యార్థులు ప్రశంసలు అందుకున్నారు. మొత్తం బ్రాంచ్లలో కోదాడ బ్రాంచ్ అన్ని విభాగాల్లో 8 బహుమతులను అందుకోవడం జరిగింది .అన్ని విభాగాల్లో రెండవ ప్లేస్ లో బహుమతులను అందుకోవడం గర్వించదగ్గ విషయం అలాగే విద్యార్థులకు సరైన శిక్షణను అందించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది .ఇంతటి ఘన విజయంలో పాత్ర వహించిన విద్యార్థులకు విద్యార్థులు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కోదాడ బ్రిలియన్ బ్రాంచ్ తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పి ఎస్ ఎన్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించే ప్రత్యేకమైన శైలి ఈ ఇంగ్లీష్ లిట్రరీ కాంపిటీషన్. విద్యార్థులు సరైన అవకాశాన్ని అందిపుచ్చుకొని తమదైన శైలిలో అన్ని విభాగాల్లో బహుమతులను సాధించడం మంచి శుభ పరిణామం. అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# బిజెపి శ్రేణుల సంబరాలు



నెరేడుచెర్ల ఫిబ్రవరి 8 నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో శనివారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అరవింద్ కేజ్రీవాల్ అవినీతి ప్రభుత్వానికి ప్రజలు సరైన తీర్పును ఇచ్చారు అని అన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వం లో రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీనే అధికారంలో వస్తుందని అన్నారు. అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ళ రామమూర్తి, జూలూరి అశోక్, పాలకవీడు మండల అధ్యక్షులు రమావత్ నరీ నాయక్, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు మధు, , తాళ్లూరి రమేష్ నాయుడు, ,చిన్నపల్లి శ్రీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, కార్యదర్శి చింతకుంట్ల రాజేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు అంబటి నాగేశ్వరావు, సమ్మెట నాగరాజు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, కొణతం కిరణ్, దేవిరెడ్డి నాగిరెడ్డి, రూపానీ ఉదయ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామికిఅభిషేకం కార్యక్రమం



హుజూర్ నగర్ ఫిబ్రవరి 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన ఆంజనేయస్వామి వారి దేవాలయంలో భీష్మఏకాదశి శనివారం సందర్భంగా దేవాలయం లో భక్తుల కోలాహాల నడుమ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన, స్వామివారికి అరటి పండ్లను పులిహోర ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో అలహరి నరసింహాచార్యులు మూడుంబై అన్వేష్ కుమారాచార్యులు ఈవో టీవి చలపతి గురునాథం కామిశెట్టి సీతారావమ్మ, సందీప్ రెడ్డి నాగరాజు భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నూతనకల్లో ఘనంగా బోల్క సైదులు జన్మదిన వేడుకలు



తుంగతుర్తి ఫిబ్రవరి 8 నిజం చెపుతాం నూతనకల్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొల్క సైదులు యాదవ్ జన్మదిన వేడుకలుతుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువా తో సత్కరించి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపెల్లి వీరన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్ తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు నిద్ర సంపత్ నాయుడు మూడ్ మోహన్ నాయక్తాళ్ల సింగారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జటంగి గణేష్, లింగేష్, బుల్లేష్, వెంకట్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంబర్పేట మనోజ్ యాదవ్ బీజేవైఎం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్



అంబర్పేట్: జనవరి08( నిజం చెపుతాం ) "ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి కారణమైన ప్రతి బీజేపీ కార్యకర్తకు నేతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బీరెల్లి మనోజ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.గత రెండు ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కే పరిమితమైన బీజేపీ, ఈసారి పూర్తి ఆధిక్యంతో విజయం సాధించడం ప్రతి బీజేపీ కార్యకర్త, నాయకుడి కృషి నీ కొనియాడారు.అవినీతి ఆరోపణతో లిక్కర్ స్కామ్ లో ఇరుక్కుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు తిరస్కరించినందుకు సంతోషంగా ఉందనిఢిల్లీ ప్రజలు బీజేపీ పట్ల చూపిన విశ్వాసానికి, మద్దతుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విజయం ఢిల్లీ ప్రజల అభివృద్ధి, మంచి పాలనకు, భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్రగామిగా నిలిపేందుకు ఇది ఒక నూతన అధ్యాయం అని నేను నమ్ముతున్నాను. ఇక రాబోవు గ్రేటర్ హైదరాబాద్ ఎలక్షన్లలో కాషాయపు జెండా రెపరెపలాడించడానికి కార్యకర్తలుగా సన్నద్ధంగా ఉన్నామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అంబర్ పెట్ డివిజన్ ఆకాష్ నగర్,ఎంసిహెచ్ కాలనీ వెళ్లే రహదారిలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో



అంబర్పేట్: జనవరి08( నిజం చెబుతాం)ఈ సందర్భంగా కార్పొరేటర్ సిపిఎల్ నుండి %ఎష్ట్ర% కాలనీ ఆకాష్ నగర్ వెళ్లే రహదారి లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండడంతో సంబంధిత అధికారులని సిబ్బందిని పిలిపించి వెంటనే సమస్యని పరిష్కరించాలని తెలియజేశారు, మరియు ఆకాష్ నగర్ వెళ్లే రహదారిలో రోడ్డుపైన మట్టి కుప్పలు చెత్తాచెదారం ఉండడంతో సంబంధిత సిబ్బందితో మాట్లాడి వెంటనే మట్టికుప్పలని తొలగించాలని, పారిశుద్ధ్యనికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు %ూజు% మల్లికార్జున్, సిబ్బంది,స్థానిక బస్తీ ప్రజలు మహమ్మద్ సమీర్, మహమ్మద్ మున్నా, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక ప్రగతిలో సింగరేణి పాత్ర కీలకం - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



## - ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ తొలి సమావేశం నిర్వహించిన చైర్మన్ వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 8 హైదరాబాద్ లోని అసెంబ్లీ లో ప్రభుత్వ సంస్థల కమిటీ తొలి సమావేశం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎనర్జీ ప్రిన్సిపుల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్ , తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి,అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు,కమిటీ సభ్యులు మక్కాన్ సింగ్ ఠాగూర్, సంజీవ రెడ్డి, తాత మధు,మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫెండి, తోట లక్ష్మీ కాంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...సింగరేణి దేశ,రాష్ట్ర ప్రగతిలో కీలకంగా అని పేర్కొన్నారు.సింగరేణి లాభాల బాటలో పయనిస్తూ అత్యధిక లాభాలను నమోదు చేయటం శుభపరిణామం అని తెలిపారు.గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం నికర లాభాలు రూ.4,701 కోట్లు కాగా ఇందులో రూ.2,412 కోట్లలో 33 శాతం కింద రూ.796 కోట్లను కార్మికులకు పంచడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు.సింగరేణి ప్రాంతాల్లో అభివృద్ధి కోసం డీ.ఎం.ఎఫ్.టీ నిధులను, సి.ఎస్.ఆర్ నిధులను ప్రణాళిక బద్ధంగా వాడుకోవాలని చెప్పారు.అలాగే సింగరేణి ఉద్యోగుల కోసం క్రమం తప్పకుండా మెడికల్ బోర్డు ను పెట్టాలను కోరారు.అలాగే మెడికల్ బోర్డు లో ఉన్న ఖాళీలను నింపాలని కోరారు. అతి త్వరలో సింగరేణి ఏరియాలో ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సందర్శించడం జరుతుందని తెలిపారు. ఈ రోజు ఉదయం కమిటీ తొలి సమావేశానికి ముందు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ అయిన వీర్లపల్లి శంకర్ గారు అసెంబ్లీ లో తమ కార్యాలయం ను ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎనర్జీ ప్రిన్సిపుల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరామ్ , తెలంగాణ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్), మాధవి,అసెంబ్లీ సెక్రటరీ నరసింహ చార్యులు ,అసెంబ్లీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైనవేళ



మాడ్గుల జనవరి 08( నిజం చెపుతాం):మాడ్గుల మండలం కోల్కులపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగం తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కగా బోధించారు.ఒకరోజు ఉపాధ్యాయులుగా విహరించిన విద్యార్థులు ఉపాధ్యాయులకు ఉన్న కష్టనష్టాలను తెలుసుకున్నారు.ఈ మేరకు కలెక్టర్ గా మోక్షజ్ఞ, జిల్లా విద్యాధికారిగా పూజిత, మండల విద్యాధికారిగా రక్షిత, ప్రధానోపాధ్యాయులుగా అర్చన,పీఈటీలుగా రామ్ చరణ్,మణికంఠ 20 మంది విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శివకుమార్,కవిత,శ్రీను, భూపతి,చంద్రకళ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్వాన్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మామిడి మాధవి...



గండిపేట్, ఫిబ్రవరి 8 (నిజం చెపుతాం): కార్వాన్ నియోజకవర్గం మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మామిడి మాధవి నియమితులయ్యారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ ఆదేశాల మేరకు కార్వాన్ నియోజకవర్గంలో మెంబర్షిప్ డ్రైవ్ ఆధారంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు చేతుల మీదుగా శనివారం గాంధీభవన్ లో నియామక పత్రాన్ని మామిడి మాధవి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర మహిళా కాంగ్రెస్ మరింత ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తుందని, అందుకోసం మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ తో పాటు తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు, జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో కష్టపడిన వారికి అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తనవంతు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిజెపి విజయంతో కార్వాన్ నియోజకవర్గంలో సంబరాలు...




గండిపేట్, ఫిబ్రవరి 8 (నిజం చెపుతాం): దేశ రాజధాని ఢిల్లీ లో బిజెపి విజయ డంకా మ్రోగించడంతో కార్వాన్ నియోజకవర్గం బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. శనివారం ఉదయం ఢిల్లీ ఎన్నికల్లో ఫలితాలు వెలుపడ్డాయి. ఈ ఫలితాలలో బిజెపి విజయం



సాధించడంతో పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని లంగర్ హౌస్ లో పటాకులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సాంబరాలలో హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఆల్వాల్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సీ మోర్చా నాయకులు పూర్ణచంద్రరావు, వినే సింగ్, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి తో పాటు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. గండిపేట మండలం పరిధిలోని కూడా బిజెపి నాయకులు పటాకులు పేల్చి, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, బిక్షపతి యాదవ్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు

# రేషన్ కార్డులకు మీసేవాలో కొత్త దరఖాస్తుల నిలిపివేత




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)రాష్ట్రంలో కొత్తగా రేషన్కార్డులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే వారికి ప్రభుత్వం షాక్ ఇచ్చింది శనివారం నుంచి మీసేవాలో దరఖాస్తులు స్వీకరించాల్సి ఉండగా.. తాత్కాలికంగా వాటిని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.ప్రజాపాలనలోని అర్జీదారులు మరోసారి దరఖాస్తులు చేసుకుంటే డూప్లికేట్స్ ఎక్కువయ్యే అవకాశముంది అని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - నారాయణ ఖేడ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ నేతాజీ







సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిది తుక్కా రెడ్డి పిబ్రవరి 08(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్... ప్రతీ పాడి రైతు పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకొని మేలు పొందాలని నారాయణ ఖేడ్ మండల పశు వైద్యాధికారి డా నేతాజీ అన్నారు. శనివారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మరియు పశుసంవర్ధక శాఖ సహకారం తో నాగపూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో అయన పాల్గొని పశువులకు గర్భస్తపరీక్షలు. సాధారణ చికిత్సలు. మరియు మేకలు. గొర్రెలకు కాలనుగుణంగా వచ్చే వ్యాదులు గురుంచి రైతులకు అవగాహన కల్పించారు.మరియు అవసరం అయిన వాటికి తగినమందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి. గోపాల మిత్రలు సాయిలు. నాగ్ గొండ. సంతోష్. ప్రజా ప్రతినిధులు. పాడిరైతులు పాల్గొన్నారు

# ఉప్పల్ డిగ్రీ కళాశాలలో జాతీయ అవర్తన పట్టిక దినోత్సవం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఆవర్తన పట్టిక దినోత్సవం ( నేషనల్ పీరియడక్ టేబుల్ డే ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవర్తన పట్టిక పితామహుడు దిమిత్రి మెండలీఫ్ సేవలను ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కొనియాడారు."ఆవర్తన పట్టిక" అనునది రసాయన మూలకాలను వాటి పరమాణు సంఖ్యలు, ఎలక్ట్రాన్ విన్యాసముల ఆవర్తన రసాయన ధర్మముల ఆధారంగా ఏర్పాటు చేయబడిన ఒక అమరిక అని పేర్కొన్నారు. ఆవర్తన పట్టికలోని కొన్ని మూలకాల రసాయన ధర్మాలను గురించి వక్తలువివరించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి సహాయాచర్యులు కె. గీత, జి.శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ నిర్వహించగా, ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.ఆర్ చంద్రసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో రెపరెపలాడిన కాషాయం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో చిల్కనగర్ డివిజన్లోని, బ్యాంక్ కాలనీ చౌరస్తాలో గోంగూలూరి శ్రీనివాస్ శర్మ , ఎం.సతీష్ కుమార్ , పి. రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతుందని కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు స్వీట్లు పంచి, టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు షీలా అజయ్ కుమార్ గుప్త ,హరి ప్రసాద్ గుప్త ,పి.యాదగిరి , పురుషోత్తం రెడ్డి, నెల్లూరి మల్లికార్జున్ శర్మ, రాజు , భరత్, బింగి వంశీ, కరుణాకర్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 8 లో సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్లోని వెంకటరెడ్డి నగర్ వీధి నంబర్ ఎనమిది లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం డివిజన్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, మంచినీటి పైపులైన్లు, డ్రైనేజీ పైపులైన్లు కొత్తగా నిర్మిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజయ్ పటేల్, చెల్లోజు ఎల్లాచారి ,దారం వెంకట్ గుప్త, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# పార్టీలకు, కులాలకు అతీతంగా అభివృద్ధి పనులు

## - మున్నూరు కాపు, రెడ్డి శ్మశాన వాటికను రూ.1.50 కోట్లతో అభివృద్ధి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ లో రాజకీయాలకు, కులాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్లోని మున్నూరు కాపు, రెడ్డి స్మశాన వాటికను రెండు విడతల్లో రూ. కోటిన్నర నిధులతో అభివృద్ధి చేసినట్టుగా తెలిపారు.ఇదే తరహాలో డివిజన్లోని మిగతా స్మశాన వాటికలను అభివృద్ధి చేయడంతో పాటు వాటిల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్టుగా చెప్పారు. కమాన్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ కు చెందిన కీర్తిశేషులు నయాబ్ హనుమంతు పేరున వారి కుమారుడు నయాబ్ వెంకటేష్ వారి తండ్రి జ్ఞాపకార్థం కమాన్ ను నిర్మించారు. దీనిని శనివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ ప్రారంభించారు. కార్పొరేటర్ కు ఘన సత్కారంలి కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డికి పలు కాలనీలవాసులు, మున్నూరు కాపు రెడ్డి స్మశాన వాటిక ప్రతినిధులు ఘనంగా సత్కారం చేశారు. ఉప్పల్లోని లక్ష్మారెడ్డి కాలనీలో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్నూరు కాపు, రెడ్డి స్మశాన వాటిక అభివృద్ధికి మొదటి విడతగా రూ.కోటి 5 లక్షలు, రెండో విడతలో రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేసినందుకు శ్మశాన వాటిక ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దుబ్బ నర్సింహా రెడ్డి ,మేకల హనుమంత్ రెడ్డి మేకల వెంకట్ రామ్ రెడ్డి, శామీర్పేట్ ధర్మా రెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి గోనె అర్జున్ రెడ్డి,గోనె ప్రభాకర్ రెడ్డి వాకిటి బుచ్చి రెడ్డి,బాకారం లక్ష్మణ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,తుమ్మల దేవి రెడ్డి అంజిరెడ్డి,నాగిరెడ్డి,నాయబు లక్ష్మమ్మ నాయబు వెంకటేష్,ఉల్చ రాజు, సుక్క చంద్రమోహన్, రోకట్ రామ్, ఉల్చ మల్లేష్, తుమ్మల రాజేందర్ రెడ్డి, ఏసురు యాదగిరి,మస్కా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో కూచిపూడి నాట్య ప్రదర్శన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం గురువు పావని శ్రీలత ప్రసాద్ శిష్య బృందం చే కూచిపూడి నాట్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. రంగపూజ, శ్రీ గణపతిమ్, విన్నపాలు, నమశ్శివాయ, జతిస్వరం, ఇదిగో భద్రాద్రి , దశావతర శబ్దం, మొదలైన అంశాలను శ్రీదేవి, అలేఖ్య రెడ్డి, జెస్సికా, కైవల్య, సుదీక్ష, నమ్రత, మహతి,నక్షత్ర, స్నిగ్ధ, సాయి కృతిక, హంసిని, అనేక, హెూషిక, జోషిక, షాలిని, నిశిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# సహకార బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభించిన వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ సహకార బ్యాంక్ నూతన వాణిజ్య సముదాయ భవనాన్ని మేడ్చల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్లి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి ప్రారంభి%శీ%చినసహకార బ్యాంకు చైర్మన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ రాజ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,వైస్ చైర్మన్ బద్దం అనంత రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మామి%శీ%డ్ల ముత్యాల యాదవ్ మాజీ సహకార బ్యాంకు చైర్మన్ గొంగళ్ళ స్వామి,రామోజీ డైరెక్టర్లురేసు లక్ష్మారెడ్డి ,జడిగే రమేష్ జిల్లెల పోచిరెడ్డి,గ్యారావెంకటేష్,ఇటికల రామ కృష్ణ రెడ్డి,వి ఉదయ్ కుమార్ రెడ్డి,బి. స్రవంతి కృష్ణారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి,గోపు బాల్ రాజ్,వి లక్ష్మమ్మ,, మహేందర్ నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంత%శీ% అంజిరెడ్డి,మాజీ ఎంపీటీసి కందుల కుమార్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజు ముదిరాజ్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు కొంత%శీ% అంజిరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఫరూక్ భాయ్,మాజీ వార్డు సభ్యులు గడీల సంజీవ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొక్క సంజీవ రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు రాజారత్నం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్,నాయకులు నరసింహ,సామల అమరేందర్ కె నర్సింగ్ రావ్,బొక్క సత్తి రెడ్డి, సిరాజ్ భాయ్,కంద కట్ల మాధవ రెడ్డి,నరసింహ, రాజుతదితరులు పాల్గొనాలని బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ప్రధాన కార్యదర్శి ఘట్కేసర్ మున్సిపల్ (కాంగ్రెస్ పార్టీ )తెలిపారు

# ఉప్పల్ మెట్రో స్టేషన్ క్రింద గుర్తు తెలియని శవం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం)ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఉప్పల్ మెట్రో స్టేషన్ కింద ఒక 55 సంవత్సరాల వయసు గల మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు చుట్టుపక్కల విచారించగా అతడు భిక్షాటన చేసి అక్కడే నివసిస్తున్నాడని తెలిసింది అతడు బ్రౌన్ అండ్ బ్లాక్ కలర్ చెక్స్ షర్టు మరియు బ్రౌన్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు, మృతుడి ఒంటిపైన ఎటువంటి గాయాలు లేవు మృతదేహం డికాంపోజ్ స్థితిలో ఉన్నది చనిపోయి వ్యక్తి కి సుమారుగా రెండు రోజులు అయి ఉండొచ్చని భావిస్తున్నారు, మృతుడికి ఎవరూ లేరని తెలిసింది మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించి దర్యాప్తు చేస్తున్నా పోలీసులు.

# నారాయణపేట లో భాజపా నేతలు సంబరాల



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08 ( నిజం న్యూస్)దిల్లీలో బీజేపీ విజయకేతనామ్ ఎగురవేసినందున భాజపా నాయకులు నారాయణపేటలో టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పగడాల సీను, ఉపాధ్యక్షుడు సతి యాదవ్, నందు నమాజీ, పోసల్ వినోద్, రఘువీర్ యాదవ్,అశోక్,కృష్ణ యితర నాయకులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఫిబ్రవరి 8 (నిజం చెబుతాం**



)భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో విజయదుందుభి మోగించిన సందర్భంగా రామంతపూర్ డివిజన్లో రామంతపూర్ మెయిన్ రోడ్డు పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో మిఠాయిలు పటాకుల చప్పులతో ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది, ముత్తినేని జగదీష్, బుర్ర రాజేశ్వర్, రేవు నరసింహ కురుమ, జగన్ యాదవ్, ఉలుగొండ నారాయణ దాస్, నాగేష్ గుప్తా, వేముల తిరుపతయ్య, ఉపేందర్ యాదవ్, దానయ్య, పలుగుల అంజయ్య పటేల్, సౌళ్ళ శ్రీనివాస్, శైలేందర్, ఆది సత్యనారాయణ, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్, తాళ్ల మంగమ్మ, అంబటి భాగ్యలక్ష్మి, వీణ, శీలం సుధా, ఆనందరావు,